
RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 250 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శనివారం 14, జనవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**ట్వీట్ చేసిన కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి**

**న్యూఢిల్లీ,జనవరి13(ప్రజామంటలు):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ట్విటర్ ద్వారా బడ్జెట్ సమావేశాల షెడ్యూల్‌ను ప్రకటించారు. మొత్తం రెండు విడతల్లో 66 రోజులపాటు ఈ సమావేశాలను నిర్వహించనున్నారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత, మార్చి 13 నుంచి ఏప్రిల్ 6 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఈ సమావేశాల్లో పలు బిల్లులకు చట్ట



రూపం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తుండగా.. ధరల పెరుగుదలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు ప్లాన్ చేస్తున్నాయి.



## సొంతూరుకు వెళ్లడమెలా..?

- పల్లెకు బయలుదేరిన పట్టణ ప్రజలు
- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రద్దీ
- అదనపు బస్సులు నడుతుపున్న ఆర్టీసీ
- పలు రూట్లలో ఎంఎంటిఎస్ రైళ్ల రద్దు
- బోసిపోతున్న జంటనగరాలు

**హైదరాబాద్,జనవరి13(ప్రజామంటలు):** సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణ వాసులు సొంతూళ్లకు బయలుదేరారు. దీంతో నగరాలు ఖాళీ అవుతున్నాయి. ఈ క్రమంలో బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు జనంతో కిక్కిరిసిపోతున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రయాణికులతో రద్దీగా మారింది. ప్రయాణికులు టికెట్ల కోసం గంటల తరబడి కౌంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఈ నేపథ్యంలో రద్దీని తగ్గించేందుకు రైల్వే అధికారులు అదనంగా మరికొన్ని టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేశారు.

మిగతా... 2లో

## విజయవాడ హైవేపై భారీ రద్దీ

- సొంతూళ్లకు బయల్దేరిన వందలాది వాహనాలు
- ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికుల పడిగాపులు

**నల్లగొండ,జనవరి13(ప్రజామంటలు):** హైదరాబాద్- విజయవాడ హైవేపై భారీగా వాహనాలతో రద్దీగా మారింది. సెలవులు రావడంతో హైదరాబాద్ వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు. ఒకే సమయంలో వేల సంఖ్యలో వాహనాలు రావడంతో పంతంగి టోల్‌ప్లాజా దగ్గర వాహనాలు బారులు తీరాయి. సాధారణ రోజుల్లో ఈ రెండు రూట్లలో కలిపి 24 గంటల్లో 10 వేల కార్లు వస్తుంటాయి. పండుగ కావడంతో వాహనాలు పెరిగి రద్దీ భారీగా పెరిగింది.

మిగతా... 2లో

## స్టార్టప్స్‌కు వెల్లువలా పెట్టుబడులు




- వినూత్న ఆలోచన, యోగ్యత ఉంటే చాలు
- ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ వెల్లడి
- హైదరాబాద్‌లో డీవీసీ సంస్థ ప్రారంభం
- పెట్టుబడులపై టీ హబ్‌తో ఒప్పందం

**హైదరాబాద్ జనవరి 13 (ప్రజామంటలు):** వినూత్నమైన ఆలోచన, అందుకు తగిన యోగ్యత ఉన్న అంకుర సంస్థలకు పెట్టుబడి నిధులు లభించడం సమస్యే కాదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కే తారకరామారావు చెప్పారు. తమ పెట్టుబడులకు నికర లాభాలు వస్తాయన్న భరోసా ఉన్న చోట తమ నిధులను వెచ్చించేందుకు గల అవకాశాల కోసం ప్రపంచంలో ఎంతోమంది ఎదురుచూస్తున్నారని తెలిపారు. టీహబ్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అమెరికాకు చెందిన సీమాంతర పెట్టుబడుల సంస్థ డల్లాస్ వెంచర్ క్యాపిటల్ (డీవీసీ)ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.

మిగతా... 2లో

### 16 నుంచి కెటిఆర్ దావోస్ పర్యటన

- వరల్డ్‌ఎకనమిక్ ఫోరమ్‌లో పాల్గొననున్న మంత్రి

**హైదరాబాద్,జనవరి13(ప్రజామంటలు):** దావోస్ సదస్సు కోసం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ స్విట్జర్లాండ్ వెళ్లనున్నారు. ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమ్మిట్-2023లో కేటీఆర్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు ఘనంగా స్వాగతం పలికేందుకు ప్రవాస భారతీయులు సిద్ధంగా ఉన్నట్లు బీఆర్ఎస్ స్విట్జర్లాండ్ అధ్యక్షుడు గందె శ్రీధర్ తెలిపారు. ఈనెల 15వ తేదీన జురిక్ నగరంలో జరిగే మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలోనూ కేటీఆర్ పాల్గొననున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రవాస భారతీయ ప్రతినిధులు కిషోర్ తాటికొండ,

మిగతా... 2లో

## గంగా క్రూయిజ్‌కు ప్రధాని మోడీ పచ్చజెండా

- వారణాసి నుంచి దిబ్రూగఢ్ వరకు 3200 కిమీ ప్రయాణం
- అత్యంత లగ్జరీ క్రూయిజ్‌గా పలుసౌకర్యాలు

**న్యూఢిలలీ,జనవరి13(ప్రజామంటలు):** ప్రపంచంలోనే అత్యంత పొడవైన రివర్ క్రూయిజ్ ప్రారంభమయ్యింది. ఎంవీ గంగా విలాస్‌ను ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ప్రధాని నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు వారణాసిలో టెంట్ సిటీని ప్రారంభించడంతో పాటు రూ.1000 కోట్ల విలువైన అనేక ఇతర అంతర్గత జలమార్గాల ప్రాజెక్టులకు కూడా మోడీ శంకుస్థాపన చేశారు. భారత్‌లో మీరు ఊహించగలిగేవన్నీ ఉన్నాయని, ఇది మీ ఊహకు మించినదని ప్రధాని మోడీ ఈ సందర్భంగా అన్నారు. భారతదేశాన్ని మాటల్లో నిర్వచించలేమన్న ఆయన... దీన్ని మన మనసు ద్వారానే అనుభూతి చెందగలమని

మిగతా... 2లో






## పాఠశాల విద్యాశాఖలో ఖాళీలు భర్తీ చేస్తాం

- ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి
- యూటీఎఫ్ 5వ రాష్ట్రస్థాయి సదస్సులో మంత్రి సబిత

**హైదరాబాద్,జనవరి13(ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేస్తున్న ఉద్యోగాల్లో ఎక్కువగా విద్యాశాఖ లోనే ఉన్నాయని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. శుక్రవారం మన్నెగూడలో టీఎస్ యూటీఎఫ్ 5వ రాష్ట్రస్థాయి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం

మిగతా... 2లో



## హోమియో వైద్యశిఖరం పావులూరి కృష్ణచౌదరి కన్నుమూత

**హైదరాబాద్,జనవరి13(ప్రజామంటలు):** తెలుగు రాష్ట్రాల్లో హోమియోపతి వైద్యానికి చిరునామాగా మారిన డాక్టర్ పావులూరి కృష్ణచౌదరి (96) తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. గురువారం రాత్రి హైదరాబాదు అమీర్ పేటలోని ఆయన స్వగృహంలో మరణించారు. నాలుగు నెలల కిందట గుండె కవాట మార్పిడి చికిత్స జరిగింది. గత కొన్ని రోజులుగా ఇంటి వద్దనే చికిత్స తీసుకుంటున్నారు. కృష్ణ చౌదరి భార్య సుందర రాజేశ్వరి 2010లోనే కన్నుమూశారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె.. పెద్ద కుమారుడు 18 ఏళ్ల ప్రాయంలోనే మృతి చెందారు. రెండో కుమారుడు డాక్టర్ నరేంద్రనాథ్ అమెరికాలో

మిగతా... 2లో



## గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల..

### జూన్‌లో మెయిన్

- 25,050 మంది అభ్యర్థులు అర్హులు
- మెయిన్ పరీక్ష విధానం 18వ తేదీన వెల్లడి
- హైకోర్టు ఆదేశాలతో సమాంతర రిజర్వేషన్లు
- ప్రతి సామాజిక వర్గంలో 1:50 మంది ఎంపిక


**హైదరాబాద్ జనవరి 13 (ప్రజామంటలు):** గ్రూప్-1 ప్రిలిమినరీ ఫలితాలను టీఎస్‌పీఎస్సీ శుక్రవారం ప్రకటించింది. జూన్‌లో మెయిన్ పరీక్ష నిర్వహించనున్నట్టు వెల్లడించింది.

మిగతా... 2లో

## కేంద్ర మాజీమంత్రి శరద్ యాదవ్ కన్నుమూత

- సంతాపం తెలిపిన ప్రధాని మోడీ తదితరులు
- తెలంగాణ ఉద్యమానికి మద్దతు తెలిపారన్న కెసిఆర్


**పాట్నా,జనవరి13(ప్రజామంటలు):** మాజీ కేంద్ర మంత్రి శరద్ యాదవ్ (75) గురువారం రాత్రి కన్ను మూశారు. వయోభారంతో బాధ పడుతున్న శరద్ యాదవ్‌ను చికిత్స కోసం ఆయన కుటుంబ సభ్యులు గుర్‌గ్రామ్‌లోని ఫోర్టిస్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తు న్నారు. ఆయన పరిస్థితి విషమించడంతో మరణించి నట్లు కూతురు సుభాషిణి శరద్ యాదవ్ ట్విట్టర్ వేదికగా తెలిపారు.



జనతాదళ్ యునైటెడ్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఉన్న శరద్ యాదవ్ ఏడుసార్లు లోక్‌సభకు, మూడు సార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2018లో లోక్ తాంత్రిక్ జనతాదళ్ పార్టీని స్థాపించారు. 1947 జూలై 1న మధ్యప్రదేశ్ రాష్ట్రంలో శరద్ యాదవ్ జన్మించారు. బీహార్‌లో ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తదితరులతో కలిసి పని చేసిన అనుభవం ఉంది. 1989కి ముందు విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ స్థాపించిన జనతాదళ్ పార్టీలో కీలకంగా వ్యవహరించారు. గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న శరద్ యాదవ్

మిగతా... 2లో

## ప్రజానాడి






## మహారాష్ట్రలో ఘోరరోడ్డు ప్రమాదం

- నాసిక్ వద్ద ట్రక్కును ఢీకొన్న భక్తుల బస్సు
- పదిమంది అక్కడిక్కడే దుర్మరణం
- విచారణకు ఆదేశించిన సిఎం షిండే

**ముంబై,జనవరి13(ప్రజామంటలు):** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డుపై వెళ్తున్న ట్రక్కును బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో 10 మంది అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాగారు. పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన నాసిక్- షిరిడీ హైవేపై చోటు చేసుకోగా.. ప్రమాద సమయంలో బస్సులో

మిగతా... 2లో

## కరీంనగర్‌లో శ్రీవారి ఆలయాన్ని నిర్మిస్తాం

- శ్రీవాణి ట్రస్ట్ విరాళాలతో ఆలయాల పునరుద్ధరణ
- టిటిడి ఇవో ధర్మారెడ్డి వెల్లడి

**తిరుమల,జనవరి13(ప్రజామంటలు):** కరీంనగర్‌లో 10 ఎకరాల స్థలంలో శ్రీవారి ఆలయాన్ని నిర్మిస్తామని ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు. శుక్రవారం డయల్ యువర్ ఇవో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్టుకు భక్తులు ఇచ్చే విరాళాలతో వెనుకబడిన ప్రాంతాలలో ఆలయాలు నిర్మాణం, పురాతన ఆలయాల పునరుద్ధరణ చేస్తున్నామన్నారు. లక్ష రూపాయల కంటే తక్కువ విరాళం ఇచ్చే భక్తులకు.. శ్రీవాణి ట్రస్ట్ దాతలకు దర్శన సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. శ్రీవాణి ట్రస్ట్ టిక్కట్ల విధానంతో దళారి వ్యవస్థను అరికట్టగలిగామన్నారు.

మిగతా... 2లో



# కేంద్ర మాజీమంత్రి శరద్ యాదవ్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

నిన్న తీవ్ర అస్వస్థతకు గురియ్యారు. దీంతో ఆయనను గురుగ్రామ్‌లోని ఓ ఆసుపత్రి ఎమ్జ్గన్సీ వార్డులో చేర్పించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు ఆయన. 'ఆసుపత్రికి తీసుకొచ్చేసరికే ఆయన అపస్మార స్థితిలో ఉన్నారు. పల్స్ లేదు. తొలుత సీపీఆర్ ప్రయత్నించి చూశారు. ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని.. ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మధ్యప్రదేశ్‌లోని హోషంగాబాద్ జిల్లాలో 1947 జులై 1న జన్మించిన శరద్ యాదవ్ రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారు. 1974లో జబల్‌పూర్ ఉప ఎన్నికల్లో పోటీ చేయాల్సిందిగా అప్పటి రాజకీయాల్లో సంచలన నేతగా పేరున్న జయప్రకాశ్ నారాయణ్ 27 ఏళ్ల యువకుడైన శరద్ యాదవ్‌కి సూచించారు. జయప్రకాశ్ నారాయణ్ అప్పగించిన ఆ బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించిన శరద్ యాదవ్.. ఆ ఎన్నికల్లో గెలుపొంది తొలి పోటీలోనే విజయం అందుకున్నారు. అది మొదలు శరద్ యాదవ్ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో విజయాలు వరించాయి. 1999 నుంచి 2004 మధ్య వాజ్‌పేయూ ప్రభుత్వంలో శరద్ యాదవ్ పలు మంత్రిత్వ శాఖలు నిర్వహించారు. 2003లో జనతాదళ్ యునైటెడ్ జాతీయ అధ్యక్షుడ య్యారు. తన రాజకీయ ప్రస్థానంలో 2017లో బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ బీజేపీతో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో ఆయనతో విభేదించి జేడీయూ నుంచి బయటకొచ్చారు. 2018లో లోక్‌తంత్రిక్ జనతాదళ్ పార్టీ ఏర్పాటు చేశారు. అయితే 2022 మార్చిలో ఆర్జేడీలో విలీనం చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతిపక్షాలను ఏకం చేయడంలో ఇది తొలి అడుగని శరద్ యాదవ్ తెలిపారు. శరద్ యాదవ్ మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. ఈ మేరకు ప్రధాని ట్వీట్‌చేశారు. 'శరద్‌యాదవ్ ఈ లోకాన్ని విడిచి వెళ్లడం చాలా బాధాకరం అన్నారు. ప్రజాజీవితంలో సుధీర్ఘ కాలంపాటు మంత్రిగా, ఎంపీగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. డా.లోహియా ఆలోచనలతో ఎంతో స్ఫూర్తివంతంగా నిలిచారని.. ఆయన కుటుంబ సభ్యులకు నా సానుభూతి అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. శరద్ యాదవ్ మరణం పట్ల కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ,రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గే సహా లెఫ్ట్నేతలు ఏచూరి,రాజా తదితరులు సంతాపం ప్రకటించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు కూడా సంతాపం ప్రకటించారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమానికి శరద్ యాదవ్ అందించిన మద్దతు ను సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు సీఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శరద్ యాదవ్ మరణం రాజకీయాల్లో తీరని లోటు అని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్.అన్నారు. ఆయన మృతికి ఎంపీ బండి సంజయ్ కుమార్ సంతాపం తెలిపారు. సోషల్ మీడియా వేదికగా పలుమార్లు లోక్‌సభ, రాజ్యసభ సభ్యునిగా, కేంద్ర మంత్రిగా శరద్ యాదవ్ అందించిన సేవలను స్మరించుకున్నారు. శరద్ యాదవ్ కుటుంబ సభ్యులకు బండి సంజయ్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కరీంనగర్‌లో శ్రీవారి ఆలయాన్ని నిర్మిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పది రోజులలో 6.09 లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తే.. హుండి ద్వారా 39.4 కోట్ల రూపాయల ఆదాయం లభించిందన్నారు. శ్రీవారి ఆలయంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా రోజుకు 70 వేల మంది భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తున్నామని ఈవో ధర్మారెడ్డి తెలిపారు. గత ఏడాది 2.37 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకుంటే.. హుండి ద్వారా రూ.1450 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. 11.54 కోట్ల లడ్డు ప్రసాదాలు విక్రయించామని, 4.77 కోట్ల మంది భక్తులకు అన్నప్రసాద సౌకర్యం కల్పించామని, 1.09 కోట్ల మంది భక్తులు తలనీలాలు సమర్పించారని ఈవో వెల్లడించారు. ఈనెల 28వ తేదీన రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో ధర్మారెడ్డి తెలిపారు.

## గంగా క్రూయిజ్‌కు ప్రధాని మోడీ పచ్చజెండా

(మొదటి పేజీ తరువాయి)

పర్యాటకులకు ప్రధాని మోదీ చెప్పారు. ఈ కార్యక్రమంలో జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఇతర కేంద్ర మంత్రులు, పలు శాఖల సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ గంగా విలాస్ భారతదేశ మొట్టమొదటి నదీ పర్యటక నౌక. గంగా, బ్రహ్మపుత్ర నదుల మీదుగా 3,200 కిలోమీటర్ల దూరం ప్రయాణించే ఈ లగ్జరీ నౌక.. ప్రపంచంలోనే అతిపెద్ద నదీ పర్యటక నౌకగా కూడా ఖ్యాతిని గడించింది. ఈ నౌకలో ప్రయాణికుల కోసం అత్యాధునిక సౌకర్యాలతో పాటు సూట్ గదులు, స్పా, జిమ్ సెంటర్లు, ఫ్రెంచ్ బాల్కనీలు, ఎల్‌ఈడీ టీవీలు, సేఫ్‌లు, స్మోక్ డిటెక్టర్లు, కన్వర్టిబుల్ బెడ్లు వంటివి కూడా ఉన్నాయి. 51 రోజుల పాటు సాగే తన మొదటి పర్యటనను వారణాసి నుంచి ప్రారంభించనున్న ఎంవీ గంగా విలాస్ .. భారత్‌లోని ఐదు రాష్ట్రాలతో పాటు బంగ్లాదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను కవర్ చేస్తూ మొత్తం 3,200 కి.మీ దూరం ప్రయాణించి దిబ్రూఘర్ చేరుకుంటుంది. అంతేకాక 27 నదీ వ్యవస్థల మీదుగా ఈ నౌక ప్రయాణించ నుంది. ఇక ఈ నౌక తన మొదటి పర్యటనలో భాగంగా ప్రపంచ వారసత్వ ప్రదేశాలు, జాతీయ ఉద్యానవనాలు, నదీ ఘాట్‌లు, బీహార్‌లోని పాట్నా, జార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్, పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా, బంగ్లాదేశ్‌లోని ఢాకా, అస్సాంలోని గువాహతి వంటి ప్రధాన నగరాలతో సహా 50 పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తుంది. ఎంవీ గంగా విలాస్ తన తొలి ప్రయాణంలో స్విట్జర్లాండ్‌కు చెందిన 32 మంది పర్యాటకులను తీసుకెళ్లనుంది. క్రూయిజ్‌లో స్పా, సెలూన్, జిమ్ వంటి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేసారు. దీనికి రోజుకు 25,000 నుండి 50,000 ఖర్చవుతుందని, 51 రోజుల ప్రయాణానికి మొత్తం ఖర్చు ఒక్కో ప్రయాణికుడికి దాదాపు 20 లక్షల వరకు ఉంటుందని క్రూయిజ్ డైరెక్టర్ రాజ్ సింగ్ తెలిపారు. ఈ క్రూయిజ్‌లో కాలుష్య రహిత వ్యవస్థ, శబ్ద నియంత్రణ సాంకేతికత అమర్చబడిందని స్పష్టం చేశారు. ఈ క్రూయిజ్‌లో మురుగునీరు గంగలోకి ప్రవహించకుండా మురుగునీటి శుద్ధి కర్మాగారం ఉందని, అలాగే స్నానం, ఇతర అవసరాల కోసం గంగాజలాన్ని శుద్ధి చేసే ఫిల్ట్రేషన్ ప్లాంట్ ఉందని రాజ్ సింగ్ చెప్పారు. పర్యాటక రంగంలో ఇదో గొప్ప మలుపు అన్నారు.

## 16 నుంచి కెటిఆర్ దావోస్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అనిల్ జాల, కృష్ణారెడ్డి అల్లు తెలిపారు. 2018 సంవత్సరంలో మొదటిసారి ఐటీ మినిస్టర్ హోదాలో కేటీఆర్.. దావోస్ పర్యటనకు వచ్చినట్లు వారు తెలిపారు. ప్రపంచంలోనే టాప్ కంపెనీల సీఈవోలు పాల్గొనే ఈ సమ్మిట్‌లో తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచే విధంగా కేటీఆర్ పర్యటన దోహద పడిందన్నారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రతి ఏటా పెట్టుబడులు ఆకర్షించడం జరిగింది.

ఈ ఏడాది దావోస్ ఎకనామిక్ ఫోరమ్ సమ్మిట్‌లో కూడా తెలంగాణ జైత్రయాత్ర కొనసాగాలని, పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి తరలి రావాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్, ఇతర బృంద సభ్యులకు ప్రవాసులు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల..

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోనే తొలిసారిగా సామాజికన్యాయాన్ని అనుసరించి మెయిన్‌కు అభ్యర్థులను ఎంపిక చేశారు. దేశంలో తొలిసారిగా అన్ని సామాజికవర్గాలకు సమన్యాయాన్ని టీఎస్‌పీఎస్సీ అమలు చేసింది. ప్రతి సామాజికవర్గం నుంచి 50 మందిని ఎంపిక చేయగా, మొత్తం 25,050మంది మెయిన్‌కు అర్హత సాధించారు. తొలుత 1:50 నిష్పత్తిలో మెయిన్ పరీక్షకు ఎంపిక చేస్తామని టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. 503 ఉద్యోగాలకు ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున ఎంపిక చేస్తే.. 25,150 మంది మెయిన్‌కు అర్హత సాధించాలి. అయితే మల్టీజోన్-2లో మహిళల క్యాటగిరీలో దృష్టిలోపం, జనరల్ క్యాటగిరీలో వినికిడిలోపం ఉన్న అభ్యర్థులు 111 మంది తక్కువగా ఉన్నారు. ఇవన్నీ పరిగణనలోకి తీసుకున్న కమిషన్ మెయిన్‌కు 25,050 మందిని ఎంపిక చేసింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో సమాంతర విధానంలో ఎంపిక చేపట్టింది. ఏ క్యాటగిరీలోనూ క్వాలిఫై మార్కుల ప్రకారం మెయిన్‌కు ఎంపిక చేయలేదు. యూపీపీఎస్సీ, టీఎస్‌పీఎస్సీ వంటి కమిషన్లు ప్రిలిమ్స్ పరీక్షా ఫలితాల విడుదలలో అభ్యర్థులు సాధించిన క్వాలిఫై మార్కులను వెల్లడించవు.

503 మొత్తం పోస్టులు
3,80,081 దరఖాస్తుదారులు
2,85,916 ప్రిలిమ్స్‌కు హాజరు
25,050 మెయిన్‌కు ఎంపిక

**5 ప్రశ్నల తొలగింపు**

రాష్ట్రంలో 503 గ్రూప్-1 పోస్టులను భర్తీ చేసేందుకు టీఎస్‌పీఎస్సీ గత ఏడాది ఏప్రిల్ 26న నోటిఫికేషన్ వెలువరించింది. ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,80,081 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అక్టోబరు 16న నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 2,85,916 మంది హాజరయ్యారు. అక్టోబరు 29న ప్రాథమిక కీ ప్రకటించి, అభ్యంతరాలను ఆహ్వానించింది. నిపుణుల కమిటీతో చర్చించి నవంబర్ 14న ఫైనల్ కీ విడుదల చేసింది. అభ్యర్థుల నుంచి వ్యక్తమైన అభ్యంతరాలపై సబ్జెక్టు నిపుణుల కమిటీ సిఫార్సులు పరిశీలించి 5 ప్రశ్నలను తొలగిస్తూ కమిషన్ నవంబర్ 15న తుది కీ ప్రకటించింది. మాస్టర్ ప్రశ్నపత్రం ప్రకారం 29, 48, 69, 82, 138 ప్రశ్నలను తొలగించింది.

గ్రూప్ -1 పరీక్షలో మొత్తం 150 మారులకు 5 ప్రశ్నలను తొలగించినందున.. మిగిలిన 145 ప్రశ్నలకు వచ్చిన మారులను 150 మారులకు దామాషా పద్ధతిలో వర్తింపజేసి, తుది మారులను లెకించింది. ఉదాహరణకు.. 145 మారులకు 120 వస్తే 150కి లెకించి 124.137గా నిర్ణయించారు. ఇలా మూడో డెసిమల్ పాయింట్ వరకు పరిగణనలోకి తీసుకొని తుది మెరిట్ జాబితాను కమిషన్ రూపొందించింది. ఆ లెక్క ప్రకారమే మెయిన్ పరీక్షకు అభ్యర్థులను ఎంపిక చేసింది. అయితే, బబ్లింగ్‌లో పొరపాట్లు చేసిన అభ్యర్థులను మెయిన్ పరీక్షకు పరిగణలోకి తీసుకోలేదని టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ అనితా రామచంద్రన్ తెలిపారు. ఒకవేళ రెండు లేదా అంతకంటే ఎక్కువమంది అభ్యర్థులు, స్థానికత సమానంగా ఉంటే.. పుట్టిన తేదీని పరిగణలోకి తీసుకుంటామని ప్రకటించారు.

**పూర్తి సమాచారం కోసం..**

ఈ నెల 18వ తేదీన మెయిన్ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలను http://ww w.tspsc gov in వెబ్‌సైట్‌లో పొందు పరుస్తామని టీఎస్‌పీఎస్సీ తెలిపింది. పూర్తి సమాచారం కోసం టీఎస్‌పీఎస్సీ హెల్ప్‌లైన్ 040-2244 5566, 040-23542185, 040-23542 187 నంబర్లలో (ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు) సంప్రదించాలని సూచించారు.

**కోర్టు కేసులతో ఫలితాల జాప్యం**

అక్టోబర్ నెలలోనే ప్రిలిమ్స్ ఫలితాలు ఇవ్వాలని టీఎస్‌పీఎస్సీ భావించింది. అయితే కోర్టు కేసుల నేపథ్యంలో ఆలస్యమైంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలకు బుధవారమే హైకోర్టు బెంచ్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీంతో శుక్రవారం టీఎస్‌పీఎస్సీ ప్రిలిమినరీ ఫలితాలు విడుదల చేసింది. ప్రిలిమ్స్ ఫలితాలకు మెయిన్ పరీక్షకు కనీసం 3 నెలల సమయం ఇవ్వాలని కమిషన్ భావించింది. అయితే.. మే 28వ తేదీన సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకుని జూన్ నెలలో మెయిన్ పరీక్ష నిర్వహించాలని కమిషన్ నిర్ణయించింది. అభ్యర్థులకు లభించనున్న 6 నెలల విరామం వారి ప్రిపరేషన్‌కు ఉపకరించనున్నది.

## మహారాష్ట్రలో ఘోరరోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

50 మంది ప్రయాణికులు ఉన్నారు. థానే, ఉల్లాస్‌నగర్, అంబేర్‌నాథ్‌కు చెందిన వీరంతా షిర్డీకి వెళ్తున్నట్లు సమాచారం. ప్రమాదానికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు చెందిన సాయిబాబా భక్తులు బస్సులో షిర్డీకి వెళ్తున్నారు. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో నాసిక్-షిర్డీ జాతీయ రహ దారిపై పతారే వద్ద వీరు ప్రయాణిస్తున్న బస్సు ఎదురుగా ఉన్న ట్రక్కును ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 10 మంది ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. 17 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు అధికారులు. అయితే, గాయపడ్డ వారిలోనూ కొందరు పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని వైద్యులు, అధికారులు చెబుతున్నారు. ఇక మృతుల్లో ఏడుగురు మహిళలు, ఇద్దరు చిన్నారులు, ఓ వ్యక్తి ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అతి వేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.

ఈ దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అలాగే, ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులను సీఎం షిండే ఆదేశించారు.

## పాఠశాల విద్యాశాఖలో ఖాళీలు భర్తీ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నత విద్యలో నోటిఫికేషన్లను జారిచేసిందని తెలిపారు. పాఠశాల విద్యలో ఖాళీల భర్తీ కూడా చేపడతామన్నారు.కరోనా వల్ల విద్యా వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొన్నదని వివరించారు. ఆ సమయంలో డిజిటల్ విద్యా బోధనకు ఉపాధ్యాయులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. సమాజంలో మార్పు తెచ్చే శక్తి కేవలం ఒక ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందని అన్నారు. అనేక సమయాలల్లో ప్రొఫెసర్ నాగేశ్వర్,చుక్క రామయ్య సూచనలు సలహాలు తీసుకొని ముందుకు వెళ్లామని పేర్కొన్నారు. క్రమశిక్షణ గల సంఘంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయుల కోసం పనిచేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్ర ప్రభుత్వ విప్ శైలజ టీచర్, జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి ,ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి , జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి ,డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి , టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య ,ప్రధాన కార్యదర్శి చావ రవి గారు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వెంకటప్ప, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### హోమియో వైద్యశిఖరం
## పావులూరి కృష్ణచౌదరి కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్‌గా సేవలను అందిస్తున్నారు. వీరి ఏకైక కుమార్తె అపర్ణ కూడా డాక్టర్. హైదరాబాద్ లో స్థిర నివాసం.. హోమియో వైద్య నిపుణురాలిగా పేరుగాంచారు. కుమారుడు అమెరికా నుంచి వచ్చిన అనంతరం అంత్యక్రియలను నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు చెప్పారు. వ్యక్తిగా డాక్టర్ గా అర్థవంతమైన జీవితాన్ని గడిపారంటూ స్నేహితులు, సన్నిహితులు ఆయనతో బంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు. వాస్తవానికి ఎంబీబీఎస్ చదివిన కృష్ణ చౌదరి హోమియో వైద్య వ్యాప్తి అపార కృషి చేశారు. ఆంగ్ల వైద్యం అల్లోపతి సహజ వైద్యం హోమియోపతిని మిక్స్ చేసి వ్యాధులకు చికిత్సను అందించేవారు. రోగులకు అయ్యే ఖర్చులను తగ్గించడానికి అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించడానికి 90 ఏళ్ల వయసులోనూ శ్రమించారు. అపర ధన్వంతరిగా కృష్ణ చౌదరి ఖ్యాతిగాంచారు. డాక్టర్ పావులూరి కృష్ణ చౌదరి 1926 జూన్ 30న జన్మించారు. 2023 జనవరి 12న కన్నుమూశారు.

ఎంబీబీఎస్ చదివిన కృష్ణ చౌదరి హోమియో వైద్య విధానమే మేలు అని అనుకున్నారు.. దీంతో లండన్ వెళ్లి హోమియో వైద్య విద్యను అభ్యసించి పట్టభద్రు డయ్యారు. స్వదేశానికి తిరిగివచ్చి జీవితమంతా పూర్తిగా హోమియో వైద్యం అభివృద్ధికి కృషిచేశారు. తెలుగు రాష్ట్రాల్లో హోమియో వైద్యంతో శిఖర సమానుడుగా ఎదిగారు.

## స్టార్టప్స్‌కు వెల్లువలా పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

ఇండియా ఫండ్ పేరుతో టీహబ్‌లోని స్టార్టప్‌లకు డల్లాస్ వెంచర్ క్యాపిటల్ నిధులు సమకూర్చనుంది. ఈ మేరకు మంత్రి కేటీఆర్ సమక్షంలో డీవీసీ టీహబ్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారత్ ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నదని, దేశానికి పెట్టుబడులు రాబట్టడం పెద్ద కష్టమేమీ కాదని అభిప్రాయపడ్డారు. వినూత్నమైన ఆలోచన, సృజన ఉన్న స్టార్టప్‌లకు నిధుల కొరత ఉండబోదని అన్నారు. అయితే స్టార్టప్‌లను ఎలా నిర్వహిస్తారు? డబ్బు వృథా కాకుండా వ్యాపారాన్ని ఎలా వృద్ధి చేస్తారనేదే ముఖ్యమైన అంశమని చెప్పారు. ప్రారంభించిన ఏడాదిలోనే అద్భుత పనితీరుతో టీహబ్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మంత్రి కేటీఆర్ కొనియాడారు. కొత్త స్టార్టప్‌లకు టీ హబ్ చిరునామాగా మారిందని, భారత్‌లో మొదటి ప్రైవేటు రాకెట్ టీ హబ్ నుంచే వచ్చిందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా అనేక రంగాల్లో స్టార్టప్‌లు వస్తున్నాయని, హైదరాబాద్‌లోనే సుమారు ఆరు వేల స్టార్టప్‌లు ఉన్నాయని తెలిపారు. 'ధ్రువ స్పేస్' సంస్థ హైదరాబాద్ నుంచి వచ్చి మొదటి ప్రయోగంలోనే నానో రాకెట్స్‌ని విజయవంతంగా నింగిలోకి పంపిందని పేర్కొన్నారు. డల్లాస్ వెంచర్ క్యాపిటల్ సంస్థ భారత్‌లో అనేక స్టార్టప్‌లను నెలకొల్పిందని, భారత్‌లో 25 వేల ఉద్యోగాలు కల్పించాలన్న ఆ సంస్థ ఆలోచన గొప్పదని ప్రశంసించారు. డల్లాస్ వెంచర్ క్యాపిటల్ ప్రపంచవ్యాప్తంగా అనేక స్టార్టప్‌లకు సహాయకారిగా




ఉన్నదని డీవీసీ మేనేజింగ్ డైరెక్టర్ దయాకర్ ఆర్ పుస్కూర్ చెప్పారు. బీ2బీ భారత్‌లో రూపొందించిన స్టార్టప్ అని తెలిపారు. టీహబ్ సీఈవో శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ స్టార్టప్‌లను, వాటి వ్యాపారాన్ని విస్తృతపర్చేందుకు టీహబ్‌తో భాగస్వామ్యం దోహదపడుతుందని అన్నారు. తమ సంస్థ ఇప్పటికే కొత్త పోర్ట్‌ఫోలియో కంపెనీలతో కలిసి పనిచేస్తున్నదని చెప్పారు. గ్లోబల్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వినూత్న సాంకేతికతను రూపొందించడానికి తమవంతు కృషిచేస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్, డీవీసీ కో-ఫౌండర్ అబిద్ అలీ నీముచ్‌వాలా, శ్యామ్ పెనుమాక, గోకుల్ దీక్షిత్ పాల్గొన్నారు.

## సొంతూరుకు వెళ్లడమెలా..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం 12 కౌంటర్లు మాత్రమే ఉండగా..అదనంగా మరో 9 కౌంటర్లను ఏర్పాటు చేసి మొత్తం 21 కౌంటర్లను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. అందుకుతగ్గట్లుగా సిబ్బందిని కూడా పెంచారు. రైల్వే స్టేషన్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రైల్వే పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. రైళ్ల రాకపోకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రయాణికులకు తెలిపేందుకు అదనంగా మరికొంతమంది అధికారులను ఏర్పాటు చేశారు. మరోవైపు 13, 14 తేదీల్లో పలు ఎంఎంటిఎస్ రైళ్ల సర్వీసులను రద్దు చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. లింగంపల్లి-హైదరాబాద్-లింగంపల్లి మధ్య 5 సర్వీసులను, ఫలక్ నుమా- లింగంపల్లి-ఫలక్‌నుమా మధ్య 11 సర్వీసులను, హైదరాబాద్ -ఫలక్‌నుమా-హైదరాబాద్ మధ్య రైలు సర్వీసును రద్దు చేసినట్లు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగకు ప్రజలు సొంత ఊర్లకు వెళు తుండడంతో హైదరాబాద్ ఖాళీ అవుతోంది. శుక్రవారం వేకువజామున కూడా వందలాది వాహనాల్లో పలువురు తమ సొంతూళ్లకు బయలుదేరారు. యధావిధిగానే బస్సు స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో రద్దీ కనిపించింది. తెలంగాణ పల్లెలకు వెళ్లేవారు వివిధ రూట్లలో బయలు దేరారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నగరవాసులు పల్లెబాట పడుతున్నారు. దీంతో పండుగకు ఊరెళ్లే ప్రయాణికులతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి.

హైదరాబాద్ నుంచి ఆంధ్రా ప్రాంతానికి వెళ్ళే రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసిపోతున్నాయి. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై శనివారం వేకువ జామున భారీగా వాహనాలు నిలిచిపోయాయి. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సుమారు రెండు కిలో మీటరు మేర వాహనాలు నిలిచిపోయాయి. టోల్ ప్లాజా వద్ద పది గేట్లు తెరిచినా వాహనాల రద్దీ తగ్గలేదు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో టిక్కెట్లన్నీ బుకింగ్ అయ్యాయి. దూర ప్రాంత రెగ్యులర్ రైళ్లలో రెండు నెలల క్రితమే రిజర్వేషన్లు పూర్తవడంతో పాటు అదనపు ఛార్జీలతో నడిపే ప్రత్యేక రైళ్లలో సీట్లు నిండిపోయాయి. వీటిలో చాలా రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ పరిమితి కూడా దాటిపోయింది. బెర్తు, సీటు దొరక్కపోయినా.. నిల్చొనైనా వెళ్దామనుకున్నా టికెట్లు బుక్ చేసుకునే పరిస్థితి లేదు. దీంతో సంక్రాంతికి సొంతూరుకు వెళ్లడమెలా అని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. సికింద్రాబాద్ తోపాటు కాచిగూడ, నాంపల్లి స్టేషన్లు సంక్రాంతికి ఊళ్లకు వెళ్లే తెలుగు రాష్ట్రాల ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి.



## విజయవాడ హైవేపై భారీ రద్దీ

(మొదటి పేజీ తరువాయి)

శనివారం, ఇంకా వాహనాలు పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే.. కొన్ని వాహనాలు ఫాస్టాగ్ లుసరిగ్గా స్కాన్ కాకపోవడంతో వాహనాలు టోల్ వద్ద నిలిచిపోతున్నాయని నిర్వాహకులు చెబుతున్నారు. ఇప్పటికే బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లు కిక్కిరిసిపోయాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భాగ్యనగరం నుంచి గ్రామాలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వెళ్లడంతో ఎక్కడికక్కడ పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తాయి. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ లోని పలు ప్రాంతాలకు వేల సంఖ్యలో వెళ్తున్న వాహనాలతో రద్దీ వాతావరణం కనిపిస్తోంది. దీంతో హైదరాబాద్-విజయవాడ హైవేపై నల్గొండజిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ దగ్గర వరుసగా మూడ్రోజులుగా భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగడంతో రద్దీ చాలా పెరిగిపోతుందని వాహనదారులు చెబుతున్నారు. ఒకవైపు సొంత వాహనాలున్న వారు, మరోవైపు ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో ఆంధ్ర ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉంది. శనివారం మకర సంక్రాంతిని కుటుంబసభ్యులతో జరుపుకోవాలని ఇళ్లకు పయనమవుతున్నారు. ఈ నేపథ్యంలో ఓవైపు నగరం ఖాళీ అవుతుంటే..పండక్కి గ్రామాలకు వెళ్లేవారితో టోల్ ప్లాజాల వద్ద వాహనాలు బారులు తీరుతున్నాయి. హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారిపై అర్ధరాత్రివరకు వాహనాల జాతర నెలకొంది. సంకాంత్రి సెలవులు రావడంతో.. హైదరాబాద్ నుంచి స్వగ్రామాలకు ప్రయాణికులందరూ ఒకేసారి తరలివెళ్తున్నారు. రాజధాని నుంచి వచ్చే వాహనాలు యాదాద్రి భువనగిరిజిల్లా పంతంగి టోల్‌ప్లాజావద్ద బారులు తీరుతున్నాయి. ఖమ్మం, భద్రాది, నల్గొండ, గుంటూరు, ప్రకాశం, విజయవాడ, విజయనగరం, శ్రీకాకుళం వైపు వేళ్లే వాహనాలన్నీ ఈ టోల్ ప్లాజా మీదుగానే వెళ్లాల్సి ఉంటుంది. సాధారణ రోజుల్లో విజయవాడ వైపు వేల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. వీటిలో కార్లు అధికంగా ఉన్నాయి. వాహనచోదకులు టోల్ చెల్లించడానికి సుమారు అరగంటసేపు వేచిచూడాల్సి వచ్చింది. పోలీసులు జోక్యం చేసుకొని టోల్ చెల్లింపు కేంద్రాలను ఎక్కువగా తెరిపించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. పండక్కి రెండు రోజుల ముందే సొంతూళ్లకు పయనమవడంతో రహదారులపై వాహనాల రద్దీ పెరిగింది. మరీ ముఖ్యంగా.. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై సంక్రాంతి రద్దీ కొనసాగుతోంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దాల్సి వచ్చింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో ఉదయం నుంచే తీవ్రంగా ట్రాఫిక్ రద్దీ నెలకొంది. పెద్దసంఖ్యలో వాహనాల రాకపోకలు కొనసాగుతుండటంతో ప్రజలు రోడ్డు దాటేందుకు సైతం ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేటు వద్ద వాహనాలు బారులుతీరాయి. టీఎస్ ఆర్టీసీ సంక్రాంతికి అదనపు వడ్డన లేకుండా సాధారణ చార్జీలతో ప్రత్యేక బస్సులు నడుపుతుండడంతో ఎక్కువ మంది ఆ బస్సుల్లోనే వెళ్లేందుకు మొగ్గుచూపుతున్నారు. హైదరాబాద్ నుంచి సొంతూరికి వెళ్లడానికి టీఎస్ ఆర్టీసీ బస్సులకే ప్రాధాన్యమిస్తున్నారు.

# సిఎం కెసిఆర్‌తో ఒడిషా మాజీ సిఎం గిరిధర్ గమాంగ్ భేటీ

### తాజా రాజకీయాలపై ఇరునేతలు చర్చ

**హైదరాబాద్,జనవరి13(ప్రజామంటలు):** బిఆర్‌ఎస్‌ను విస్తరిస్తున్న క్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ప్రగతిభవన్‌లో సీఎంతో కాసేపు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జాతీయ రాజకీయాల గురించి ఇరువురూ చర్చించుకున్నారు. ఈ భేటీలో గిరిధర్ కుమారుడు శిశిర్ గమాంగ్, ఇతర నేతలు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ పార్టీని ప్రకటించిన తర్వాత దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ముఖ్య నేతలు సీఎం కేసీఆర్‌ను కలుస్తున్నారు. దేశంలో నెలకొన్న సమస్యలు, ఇతర అంశాలపై చర్చిస్తున్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్.. బీఆర్‌ఎస్ పార్టీ ఏపీ అధ్యక్షుడిని ప్రకటించిన విషయం తెలిసిందే.

మరోవైపు ఈనెల 18వ తేదీన ఖమ్మం జిల్లాలో బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు దేశ నలమూలల నుంచి పలువురు రాజకీయ నేతలు, రైతు సంఘం నాయకులు హాజరుకాబోతున్నారు.





జగిత్యాల జిల్లా అంతర్గాం గ్రామంలో రైతు ఉత్పత్తి దారుల సంఘం 2023 నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న గ్రామ నాయకులు, రైతులు తదితరులు

## వంజరి సంఘం అధ్యక్షులుగా ఆంజనేయులు

**జగిత్యాల జనవరి 13 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ వంజరి సంఘం ఎన్నికలు ఇటీవలే ఏకగ్రీవమయ్యాయి. పట్టణ వంజరి సంఘం అధ్యక్షులుగా నవ్వోతు



ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా బానుక రాజేశం, కార్యదర్శులుగా కడెంగు శంకర్, కోశాధికారిగా నవ్వోతు రాజేందర్ లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు కొండేటి గంగాధర్, కావేటి శ్రీనివాస్, కొండేటి లక్ష్మీనారాయణ, దాత్రిక ధర్మేందర్ లు తెలిపారు.

## అష్టలక్ష్మి ఆలయంలో శ్రీ గోదారంగనాయకుల కళ్యాణ వేడుకలు

**జగిత్యాల జనవరి 13 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో శుక్రవారం శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా





అలంకరించారు. ప్రత్యేక వేదికపై ఉత్సవమూర్తులను ఉంచి కళ్యాణం వేడుకలను నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్య లో పాల్గొని కళ్యాణ వేడుకలను తిలకించి నేత్రానంద భరితులయ్యారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదములతో పాటు మహదాశీర్వచనం చేసి కళ్యాణ అక్షితలు వితరణ చేశారు. వైదిక క్రతువులను నంబి నృసింహాచార్యులు (చిన్నస్వామి), విష్ణువర్ధనాచార్యులు, చిలుక ముక్కు సంజనాచార్యులు, వేణుమాధవాచార్యులు, నంబి శ్రీయుత కృష్ణచార్యులు నిర్వహించారు.

## శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో క్షీరాభిషేకం

**జగిత్యాల జనవరి 13 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం మూలవిరాట్టుకు క్షీరాభిషేకం నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని క్షీరాభిషేకాన్ని తిలకించి నేత్రానంద భరితులయ్యారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సాంప్రదాయ బద్ధంగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదముతో పాటు స్వామివారికి నివేదించిన వివిధ రకాల







నివేదనలను ప్రసాదరూపకంగా భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా క్షీరాభిషేక విశిష్టతను నంబి విజయ పార్థసారథి వివరించారు. వైదిక కార్యక్రమంలో నంబి సత్యనారాయణ చారి, నంబి నృసింహాచారి, గోవిందుల రాధాకృష్ణ బృందం నిర్వహించారు.

# ఘనంగా జరిగిన లయన్స్ ఫౌండర్ జయంతి

### ఎం.జె.ఎఫ్. ల సన్మానము

### అవార్డుల ప్రధానోత్సవం

**హన్మకొండ జనవరి 13 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఇంటర్నేశనల్ 320ఎఫ్ జిల్లా ఆధ్వర్యంలో ఆ సంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి, ఎం.జె.ఎఫ్. ల సత్కార కార్యక్రమం శుక్రవారం హనుమకొండలోని లయన్స్ భవన్ లో అత్యంత ఘనంగా జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన



లయన్స్ గవర్నర్ కన్నా పరశురాములు మాట్లాడుతూ ఎం.జె.ఎఫ్. ద్వారా అంతర్జాతీయ సంస్థకు సహకారాన్ని అందియటం తిరిగి సేవా కార్యక్రమాలకు సంబంధించి అదే ఫండ్స్ అందుకోవటం గొప్ప విషయమని అన్నారు ప్రతి లయన్ సభ్యుడు ఫౌండేషన్ శభ్యుడు కావటం ద్వారా సహకారాన్ని సహాయ గుణాలను పెంపొందించుకోవడం జరుగుతుందని గతంలో కంటే మిన్నగా ఈ ఏడాది ఇప్పటి వరకే 42 మంది ఎంజీఎఫ్ లు కావటం గొప్ప విషయమని అన్నారు. రాబోయే కాలంలో కూడా ఎక్కువ సంఖ్యలో సభ్యులు కావాలని ఆయన కోరారు. ఈ ఆరు నెలల కాలంలో వివిధ కార్యక్రమాల ద్వారా సహకారాన్ని అందించిన కోఆర్డినేటర్లను ఆయన ప్రశంసించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ వైస్ ఛాన్స్ లర్ ప్రొ. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... లయన్స్ ఇంటర్నేషనల్, ఫౌండేషన్ అంతర్జాతీయ సంస్థలు కావటం ప్రధాన విషయం అన్నారు. సేవా కార్యక్రమాల ద్వారానే ప్రజలకు మరింత దగ్గరవుతామని క్లబ్బులు నాణ్యత గల సేవా కార్యక్రమాలలో పోటీ పడాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉప గవర్నర్లు ఎన్. వెంకటేశ్వరరావు కుందూరు వెంకటరెడ్డి, మాజీ గవర్నర్లు ముచ్చ రాజిరెడ్డి, కాసమ్ అంజయ్య, డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాసరావు, కె జాన్ బన్నీ, లైన్ నాయకులు అల్లాడి ప్రభాకర్, నాగబండి రవీందర్, చంద్రగిరి ప్రసాద్, కు యాదగిరి, చిన్నమనేని జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని



నిర్వహించిన సిహెచ్ జయశ్రీని ఘనంగా సన్మానించారు. ఏడాది ఎంజీఎఫ్ పైన సభ్యులను గత ఏడాది వరకు ఎంజీఏ పైన సభ్యులను ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం ఇదే కార్యక్రమంలో గ్లోబల్ సర్వీస్ టీమ్ కోఆర్డినేటర్ డాక్టర్ తాళ్ల రవి ఆధ్వర్యంలో ద్వితీయ త్రైమాసిక అవార్డుల ప్రధానోత్సవం కన్నుల పండుగ జరిగింది. ఉత్తమ సేవలందించిన పలువురికి అవార్డులు అందజేశారు. ఆర్సి జడ్సీ మీటింగ్ జరిగింది. అంతకుముందు ఆర్.సి. కట్టంగూరు రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వేస్టేజ్ మెటీరియల్ సంబంధించి ప్రత్యేక అవగాహన కార్యక్రమం, ఇ-వెస్ట్ మెటీరియల్ సేకరణ కేంద్రం గవర్నర్ ప్రారంభించారు.

# దేవుణ్ణి మొక్కుదాం... మొక్కల్ని పెంచుదాం...

### వీరభద్రస్వామి జాతరలో వృక్షప్రసాదం పంపిణీ

**భీమదేవరపల్లి జనవరి 13 (ప్రజామంటలు):** దేవుణ్ణి మొక్కుదాం మొక్కల్ని పెంచుదాం..అనే నినాదంతో కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో వృక్షప్రసాదం పంపిణీ కార్యక్రమం ఈనెల 14 న హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు వృక్ష ప్రసాద దాత బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర ప్రాంగణంలో సురేందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ%ా%. ఇప్పటివరకు వరుసగా 5 వ సంవత్సరం మొక్కల పంపిణీ నిర్వహించామన్నారు. ఈ సంవత్సరం 14 వ తేదీ భోగి రోజున హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించడం స్వామి వారి ఆశీస్సులుగా భావిస్తున్న అన్నారు. వృక్ష ప్రసాదాన్ని అడ్డుకోవాలని ఎన్ని కుట్రలు చేసిన స్వామి వారి ఆశీర్వాదంతో వృక్ష ప్రసాద కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం ఇరవై ఐదు వేల (25,000) జామ, మామిడి మొక్కలు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం గత సంవత్సరాల లాగే ఈ సంవత్సరం కూడా మొక్కతో పాటు బ్యాగ్ ను కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం బ్రహ్మోత్సవాల్లో భాగంగా భోగి సంక్రాంతి 14,15 వ తేదీ రోజున పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండెల్లి సదానందం, గౌదల




సంపత్, ఉసకోయిల కిషన్, జీర్ర సతీష్, తాల్లపల్లి రమేష్, అంబేరు కవిత, బైరి మాధవి, శివ, మెట్టు అశోక్, నరేందర్ రెడ్డి బీజేపీ నాయకులు, జెఎస్ఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి ద్వారానే శాంతి, సౌఖ్యం

### భువనేశ్వరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి

**భీమదేవరపల్లి జనవరి 13 (ప్రజామంటలు):** భక్తి ద్వారానే శాంతి, సౌఖ్యం భువనేశ్వరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి అన్నారు. శుక్రవారం తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలం లోని కొత్తకొండ వీరభద్రస్వామి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ



ప్రసాదాలను అందజేశారు అనంతరం శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి మాట్లాడుతూ.... భక్తి ద్వారానే శాంతి, సౌఖ్యం కలుగుతాయని వీరభద్రస్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి తో పాటు మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వొడితల లక్ష్మీకాంతరావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, జెడ్పిటిసి వంగ రవీందర్, దేవస్థానం చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు ,ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రాజిరెడ్డి తో పాటు, సర్పంచులు దూడల ప్రమీల సంపత్, గుంటి ఓదెలు, రో%శీ%టాల ప్రభాకర్, ఎర్రబెల్లి శకుంతల తిరుపతిరావు లతోపాటు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్



నాయకులు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎల్తూరి ప్రభాకర్, భూక్య మొగిలి, మెట్టు సురేందర్, బైకన ఎల్లయ్య, కొక్కుల ఓదెలు, వలబోజు వెంకన్న, ఆకుల పద్మిని, నగరబోయిన రవి, రంగు రాజయ్య, నాగపురి సతీష్, మఠం శ్రీశైలం, మాడిశెట్టి సంపత్, దేవాలయ అర్చకులు, ప్రధాన అర్చకులు కంచనపల్లి రాజయ్య, ముఖ్య అర్చకులు నందనం సదానందం, అర్చకులు తాటికొండ వీరభద్రయ్య, మొగిలిపాలెం రాంబాబు, వినయ్ శర్మ, శ్రీకాంత్, శరత్ చంద్ర, కోటి, రవిశర్మ, తదితరులతో పాటు సిబ్బంది తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 2021- 22 సంవత్సరంలో ఉత్తమ సేవలు అందించిన రమేష్‌కు అవార్డు

**జనగామ జనవరి 13 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ 320 ఎఫ్ డిస్టిక్ 2021- 22 వ సంవత్సరానికి ఉత్తమ సేవలు అందించిన సభ్యులు, సంస్థలకు అవార్డ్స్ ను హనుమకొండలోని శ్రీ రామానుజ కాన్సెప్ట్ స్కూల్ లో ఏర్పాటు చేసిన అవార్డ్స్ నైట్ లో అందజేశారు. జనగామ జిల్లాలోని 80 క్లబ్బులకు గాను ఉత్తమ అధ్యక్ష పదవికి 2021-22 కి లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షుడు జైన రమేష్ కి పురస్కారం లభించింది. ఈ అవార్డును లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్లు, మల్టిపుల్ విద్యాసాగర్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు అందుకున్న రమేష్ ను లయన్స్ క్లబ్ నాయకులు అభినందనలు తెలిపారు. ఇలాంటి అవార్డ్స్ ని రాబోయే కాలంలో కూడా పొందేటట్లు సేవలు చేయాలని కోరారు.





## అమ్మకు స్వాగతం

(కవిత)



తత్ర మేషాదిషు ద్వాదశ రాశి క్రమణేషు సంచరతః
సూర్యస్య పూర్వస్మాద్రాశే ఉత్తరః రాశౌ సంక్రమణ
ప్రవేశః సంక్రాంతిః –
పుష్యమాసాన, హేమంత ఋతువున,
శీతగాలులు వీస్తూ మంచు కురుస్తూ
పుడమి శ్వేత వర్ణం పరుచుకునే
వేళ.
సూర్య భగవానుడు.
మకరరాశిలోకి ప్రవేశించే శు
భగడియల్లో
అతివలందరూ తమ ఇళ్ళ
ముంగిళ్ళను
రంగవల్లులు, గొబ్బెమ్మలతో
అలంకరిస్తూ
ముగ్గులతో స్వాగతిస్తుంటే
కదిలివస్తుంది మా సంక్రాంతి
లక్ష్మి..!
చేతికి వచ్చిన పంటను దైవానికే
సమర్పిస్తూ
నవధాన్యాలను గొబ్బెమ్మలలో కొలువుదీర్చి
స్వాగతించే అతివల కోరికలు తీర్చగా
కొంగు బంగారం చేస్తూ కదలి వస్తుంది మా సంక్రాంతి లక్ష్మి..!
తెలుగింటి ఆడపడుచులు
గొబ్బెమ్మ పాటలు పాడుతూ స్వాగతం పలకగా
అష్టలక్ష్ములతో వచ్చేసింది మా సంక్రాంతి లక్ష్మి..!
అరిసెలు చకినాల పిండి వంటల సువాసనలు వెదజల్లుతూ
స్వాగతం పలకగా వచ్చేసింది సంక్రాంతి లక్ష్మి..!
ఆప్యాయతానురాగాలు సుమ గంధాలై
పరిమళించే వేళ తీరొక్క పిండి వంటలతో కొలువు
తీరిన సౌభాగ్య లక్ష్మిని స్తుతించగా ముదమారగా వచ్చేస్తుంది
సంక్రాంతి లక్ష్మి..!
గంగిరెద్దులు నృత్యాల్లో ముంగిళ్ళు శోభాయమానంగా
హరిదాసు కీర్తనలతో భక్తి పారవశ్యం మిన్నంటగా
కదలి వస్తుంది కరుణించే సంక్రాంతి లక్ష్మి..!
నింగిలోని హరివిల్లుతో పోటీ పడుతున్నా
పతంగులతో కనువిందు చేస్తూ స్వాగతం
పలకగా వచ్చేసింది మా సిరుల
సౌభాగ్య సంక్రాంతి లక్ష్మి..!
పసిడి ధాన్యపు రాశులు నట్టింట కనువిందు
చేస్తూ స్వాగతం పలకగా వచ్చేసింది సంక్రాంతి లక్ష్మి..!
పసుపు కుంకుమలతో పూలమాలతో ముస్తాబై
గోమాతలు స్వాగతించగా వచ్చేసింది సంక్రాంతి లక్ష్మి..!
కష్టాలను దూరం చేస్తు సౌభాగ్య సిరులతో
నట్టింట కొలువు తీరుగా వచ్చింది మా సంక్రాంతి లక్ష్మి.

రచన:
మంజుల పత్తిపాటి (కవయిత్రి) డైరెక్టర్,
వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఆలేరు
బ్రాహ్మణ సేవా వాహిని, అధ్యక్షురాలు
యాదాద్రి, భువనగిరి జిల్లా

### పండగనాడు ప్రజలందరూ
## ఆనందంగా ఉండాలి

### చిన్న అజాగ్రత్తతో కొండంత నష్టం....

### విద్యుత్ వైర్లతో జాగ్రత్త సుమా!

**జగిత్యాల జనవరి 13 (ప్రజామంటలు):** సంక్రాంతి పండుగ రోజులలో పిల్లలందరూ పతంగి ఆటలతో, పెద్ద వాళ్ళందరూ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో చాలా ఆనందంగా ఉంటారు. ఈ సందర్భంలో ప్రజలందరూ భద్రతతో కూడిన జాగ్రత్త ను పాటించాల్సిందే అని విద్యుత్ శాఖ ఎస్ఈ జి. సత్యనారాయణ అన్నారు. గాలిపటం ఎగరేసేవారు విద్యుత్ వైర్లు, ట్రాన్స్ఫార్మర్స్ లేని ఖాళీ ప్రదేశాలలో ఎగరవేయగలరు. వారి వారి పిల్లలు బిల్డింగ్ పైన గాలిపటం ఎగుర వేసేటప్పుడు పెద్దలు తప్పనిసరిగా పిల్లల దగ్గర ఉండగలరు లేని యెడల మీ పిల్లలు ఎగురవేసే గాలిపటం విద్యుత్ వైర్లపై చుట్టుకోవడం వలన ప్రమాదాలు సంభవించే అవకాశం ఎంతైనా ఉంది. దయచేసి జాగ్రత్తగా భద్రతతో కూడిన సంక్రాంతి పండగను ప్రతీ వారు జరుపుకోవాలని పుర ప్రజలకు ప్రత్యేక పండగ శుభాకాంక్షలు తెలిపారు.



## పురాతన శ్రీ లక్ష్మివెంకటేశ్వర ఆలయంలో గోదాదేవి కల్యాణ మహోత్సవం

**ఇబ్రహీంపట్నం జనవరి 13 (ప్రజామంటలు):** మండలంలోని వర్షకొండ గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయంలో గోదాదేవి





కల్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం యజ్ఞ హోమం నిర్వహించారు. భక్తులందరూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంతుల శ్యామల తుకారం, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు పొను కంటి చిన్న వెంకటి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు దోమకొండ రాజన్న, ప్రేమ్ కుమార్, ధనంజయ, పుట్ట కొక్కుల నర్సయ్య,నాయకులు మామిడి సురేష్ రెడ్డి, కాశీ రావు, మరియు అర్చకులు దయాత్రి లక్ష్మీనరసింహ చార్యులు, మధుర అన్వేచార్యులు, మధుర రామాచార్యులు, దోమకొండ ప్రవీణ్ శర్మ, మరియు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాల్లో సంక్రాంతి పండుగ సందడి

జిల్లాల్లో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. ఊరూరా ఆకట్టుకునే ముగ్గులు...గ్రామాల్లో గంగిరెద్దుల సందడి...పిండివంటల వాసనలు పల్లెల్లో ప్రకృతి అందాలు మత్తెక్కించేలా ఉన్నాయి. సంక్రాంతి అంటే ఊరు అన్న విధంగా పల్లెల్లో జనాల రాకతో కళకళలాడుతున్నాయి. ఎపిలోని పల్లెల్లో ఆడపడచుల రాకతో పల్లెల్లో సందడి వాతావవరణం నెలకొంది. ఈ క్రమంలో ఇంకా కొందరు తమ స్వస్థలాలకు వెడుతూనే ఉన్నారు. పండుగకు తోడుగా వరుస సెలవులు రావడంతో ప్రజలం తా తమ స్వస్థలాలకు బయలుదేరారు. పండగవేళ సొంతూరులో ఉండాలన్న ఆనందంలో ప్రజలంతా బయలుదేరడంతో నగరాలు ఖాళీ అవుతున్నాయి. ఇప్పటికే విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చారు. దాదాపుగా అందరూ సెలవుల్లో ఉన్నట్లుగానే ఉన్నారు. భోగి,.సంక్రాంతి,కనుమ రోజులు వరుసగా సెలవులు రావడంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు మూడు రోజులు వరుసగా సెలవులు కలిసి వస్తున్నాయి. సంక్రాంతి పండుగకు ఇంటికి వెళ్లి వచ్చేందుకు సెలవులు అనువుగా ఉండడంతో.. అంతా ఊరి బాట పట్టారు.. గతానికి భిన్నంగా ఉభయతెలుగు రాష్ట్రాల్లో ఆర్టీసీ ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా సర్వీసులు నడుపుతోంది. అయితే ప్రైవేట్ ట్రావెల్స్ వాళ్లు ఛార్జీల పేరుతో దోపిడీకి పాల్పడడం మాత్రం ఆగలేదు. ఇదే అదనుగా అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఇకపోతే ప్రైవేట్ విమానాల ఛార్జీలు కూడా ఆకాశాన్నం టాయి. హైదరాబాద్ నుంచి రాజమండ్రి, విజయవాడ, విశాఖ పట్టణం వెళ్లాలనుకున్న వారికి చుక్కలు చూపిస్తున్నారు. భోగి, మకర, కనుమ సంక్రాంతి పండుగల సందర్భంగా కళాశాలలు, పాఠశాలలకు ప్రభుత్వం ఐదు రోజుల పాటు సెలవులు ప్రకటించింది. శని, ఆదివారాలు పండగ కావడంతో సెలవులు పోయాయాన్న బాధలో ఉద్యోగులు ఉన్నారు. హైదరాబాద్‌లో ఉద్యోగ రీత్యా స్థిర నివాసం ఉంటున్న వారు, ఉన్నత విద్య అభ్యసించేందుకు హైదరాబాద్ లో ఉంటున్న యువతీ యువకులు పండుగల సందర్భంగా తమ స్వస్థలాలకు చేరుకుంటున్నారు. ఈ సందర్భం గా హైదరాబాద్‌లో బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. పండుగకు పది రోజుల ముందుగానే రిజర్వేషన్లు చేసుకున్నారు. బస్సుల్లో సీట్లు దొరకక ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తుండగా.. ఇదే అదనుగా భావించి ప్రైవేట్ ట్రావెల్స్ వారు ఇష్టానుసారంగా టికెట్ రేట్లు పెంచి ప్రయాణికుల నుంచి డబ్బులు దండుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్‌తో పాటు గుంటూరు, కాకినాడ, నెల్లూరు,విశాఖ,శ్రీకాకుళం తదితర ప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నారు. డిపోల పరిధిలో ఆయా గ్రామాలకు ప్రయాణికులను తరలించేందుకు బస్సులను సిద్ధంగా ఉంచామని.. ప్రయాణికుల రద్దీని బట్టి అప్పటికప్పుడు బస్సు సమకూరుస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రజల ఆదుర్దాను ప్రైవేటు ట్రావెల్స్‌వారు తమకు అనుకూలంగా మార్చుకొని భారీ ఎత్తున దోపిడీ చేస్తున్నారు. కొన్ని రూట్లలో టిక్కెట్ కంటే మూడు రెట్లు ధరలు పెంచేశారు. నలుగురు సభ్యులు ఉన్న కుటుంబం పండుగకు వూరు వెళ్లి రావాలంటే ఖర్చు తడిసి మోపెడవుతోంది. విశాఖపట్నం లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాంటే రాను పోను బస్సుల్లో రూ. 15వేల వరకు వదిలించుకోవాల్సిందే. చాలీచాలని వేతనాలతో నగరంలో బతికే చాలా కుటుంబాలు ఈ టిక్కెట్ల ధరలు భరించలేక అసలు సంక్రాంతికి ఊరెళ్లడం మానుకు నే పరిస్థితి నెలకొంది. అటు రాయలసీమ జిల్లాలకు వెళ్లాలన్నా ఇదే తీరు. అడ్డగోలుగా భారీ ఎత్తున ధరలు పెంచినా సరే నియంత్రించే వారు లేకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్ ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందని ప్రయాణికులు వాపోతున్నారు. మూడు నాలుగురోజుల నుంచే తమ దందా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఆర్టీసీ కూడా ప్రత్యేక బస్సులు వేసినా సరిపోని పరిస్థితి ఏర్పడింది. దీంతో పలు ప్రైవేటు ట్రావెల్స్ అడ్డగోలుగా ధరలు పెంచడం సామాన్య ప్రయాణికులకు పెనుభారంగా మారింది. చాలామంది ట్రావెల్స్ నిర్వాహకులు సీట్లను బ్లాక్ చేసి మూడింతలు, నాలుగింతల ధరలకు విక్రయిస్తున్నారు. ఆన్‌లైన్‌లో బస్సుల టిక్కెట్లు విక్రయించే పోర్టళ్లకు ఎలాంటి నియంత్రణ ఉండటం లేదు. అప్పటికప్పుడు ఇవి అడ్డగోలుగా ధరలు పెంచి విక్రయిస్తున్నాయి. వారాంతం కోసం ముందే పెద్దఎత్తున టిక్కెట్ల ధరలు పెంచి సీట్లను విక్రయించడానికి పక్కా ప్రణాళిక రూపకల్పన జరిగిపోయింది. బహిరంగంగా దోపిడీ చేస్తున్నా సరే.. సంబంధిత అధికారులకు చీమ కుట్టినట్లైనా లేకపోవడం గమనార్హం. భారీ ఎత్తున ధరలు పెంచినా సరే నియంత్రించే వారు లేకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్ ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రైవేటు ట్రావెల్స్‌కు బాగా కలిసొచ్చినట్లైంది. జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులంతా గురువారమే స్వగ్రామాలు, ప్రాంతాలకు బయలు దేరారు. దీంతో ప్రధాన రాహదారులపై వాహనాల రద్దీ పెరిగింది. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. మసంక్రాతి పండుగ సందర్భంగా ప్రజలను వివిధ ప్రాంతాలకు తరలించేందుకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు డిపోల వారీగా అదనపు బస్సులను ఏర్పాటు చేశారు. జిల్లాలకు చెందిన బస్సులు హైదరాబాద్ నుంచి ఆంధ్రాప్రాంతానికి కూడా నడుపుతున్నారు.



కాకినాడ, కడప, అనంతపురం, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, రాజోలి ప్రాంతాలకు నడుపు తున్నారు. హైదరాబాద్‌తో పాటు ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులకు ఈ బస్సుల్లో తమ స్వస్థలాలకు వచ్చేందుకు వీలుగా ఉండనున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్‌తో పాటు పల్లెలకు కూడా రద్దీని బట్టి అప్పటి కప్పుడు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసారు. గత సంక్రాంతి పండగకు ఆర్టీసీకి గణనీయంగా ఆదాయం సమకూరింది. ఇదే అదనుగా ఈ యేడు కూడా ఆర్టీసీ పెద్ద మొత్తంలో ఆదాయం సమకూర్చుకునే పనిలో పడింది.





## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

### జాగ్రత్త

సంక్రాంతి పండుగరోజు ఆ కాలానీలో ఉన్న ఆరుమంది పిల్లలు భోజనాలు పూర్తి చేసుకున్నాక అక్కడున్నవరండాలో ఒక మూల ఆడుకొనసాగారు. ఆ పిల్లలందరూ ఎల్ కె జీ , యూ కె జీ , చదువుతున్న పిల్లలే. కాలనీ దాటి బయటకు వెళ్ళడానికి వీలు లేకుండా గేట్ దగ్గర సెక్యూరిటీ ఉండటం వలన పిల్లల తల్లులందరూ ఒక ఇంట్లో కూర్చొని



మాట్లాడుకొంటున్నారు .

పిల్లలు సంక్రాంతి పండుగ పలహారముల ఆటగా బెల్లం అరిసెలు చేయాలనుకొన్నారు .ఒక్కొక్కరు వెళ్లి ఇంట్లో వున్న బెల్లం తీసుకొనివచ్చారు .పవిత్ర వంటగదిలోకి వెళ్లి బెల్లం కనపడకపోవడంతో ,ఏదైనా తేవాలని అలోచించి తన కంటికి కనపడిన వాటిని తీసుకొనివచ్చింది . పవిత్ర తెచ్చినవాటిని పొడిచేసి బెల్లంలో కలిపి అరిసెలాగా తట్టి ఒక్కొక్కరు తినసాగారు కొంత సమయం గడిచింది .

" అమ్మా పిల్లందరూ వాంతులు చేసుకొంటున్నారు " వేగంగా వచ్చి చెప్పాడు సెక్యూరిటీ .

"అయ్యో ...అయ్యయ్యో ..." అంటూ అరుస్తూ పిల్లలదగ్గరకు వెళ్లారు ఆడవారు .

### పశ్చాత్తాపం

"ఆంబులెన్సు కు ఫోన్ చెయ్యండి " ఏడుపు గొంతుతో ఒకామె అంది

"పిల్లలు వాంతి ఎత్తడం చూడగానే ఫోన్ చేశాను" సెక్యూరిటీ అంటుండగా అంబులన్స్ వచ్చింది .

ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నపిల్లల డాక్టరు పిల్లలదగ్గరకు వచ్చి పరీక్షించి " ఏదో విషపదార్థం తిన్నారు" అన్నారు.

సెక్యూరిటీ వేగంగా వచ్చి" డాక్టర్ గారూ పిల్లలు ఆడుకున్న చోట ఈ మాత్రల కవరు దొరికింది "అంటూ ఇచ్చాడు

వాటినిచూడగానే "ఈ మాత్రలు వీరి చేతికి ఎలా వచ్చింది. "అన్నారు.

పవిత్ర తల్లి ఆమాత్రల కవర్ చూడగానే "డాక్టర్ ...ఇవి మా అత్తగారి ఉపయోగించే మాత్రలు.ఈ మాత్రలు ఎత్తులో వుంచానే ..." అంది

మరి కొంత సేపటికి పిల్లలందరూ మామూలు స్థితికి వచ్చాక ఇంటికి తీసికెళ్ళారు. ఆ మాత్రలు ఎక్కడినుండి తీసుకొనివెళ్ళిందో పవిత్ర చెప్పింది

బడి మైదానంలో ఆడుకొంటున్న ఆ కాలనీ పిల్లలకు ఆ విషయం చెప్పగానే ఆటను నిలిపి అందరూ ఇంటికి పరిగెత్తారు.

లోనికి వచ్చిన విశ్వంను కోపంతో కొట్టబోతుంటే అక్కడున్న ఆడవారందరూ అడ్డుకున్నారు. వారందరూ విశ్వంకు హిత బోధ చేశారు.

"క్షమించండి ఆంటీ ,మధ్యాహ్నం షెల్ఫ్ లో క్రికెట్ బాల్ కోసం వెతుకుతూ ముందుగానున్న మా నాన్నమ్మ మాత్రలు కింద పెట్టి ,వెనకనున్న బాల్ తీసుకొని వెళ్ళాను.వెళ్లే తొందరలో ఆ మాత్రలు పైన పెట్టడం మరచిపోయాను " ఏడుస్తూ అన్నాడు విశ్వం

"బెల్లంఅరిసెలు చేయడానికి ఆ మాత్రల పొడిని వాడింది . అలా చేసిన అరిసెలు తినడం వలన ఈ ప్రమాదం జరిగింది " అంది పక్కింటి పంకజం.

"మన అదృష్టం ఎవరికీ ఏమీ కాలేదు. అభం శుభం తెలియని చిన్నారులకు మాత్రలు ఎటువంటి హాని కలిగిస్తుందో తెలియకుండా ఆడుకొంటారు.మనమే చాలా జాగ్రత్తగా వాటిని దూరంగా ఉంచాలి " అన్నాడు సెక్యూరిటీ.

(అయిపోయింది)

# ప్రతిభా శాలియైన ఆర్థిక వేత్త సి.డి.దేశ్‌ముఖ్

## జనవరి 14... తొలి రిజర్వు బ్యాంకు గవర్నర్ సి.డి.దేశ్‌ముఖ్ జయంతి

సి.డి.దేశ్‌ముఖ్ (జనవరి 14, 1896 – అక్టోబరు 2, 1982) పూర్తి పేరు చింతమన్ ద్వారకానాథ్ దేశ్‌ముఖ్

స్వతంత్ర భారత దేశపు తొలి రిజర్వ్ గవర్నర్‌గా నియమితులైన తొలి భారతీయుడిగా సిడి దేశ్‌ముఖ్‌ను ఎప్పటికీ గుర్తుంచు కుంటారు. భారతీయ నాటి కరెన్సీపై సిడి దేశ్ ముఖ్ సంతకాన్ని చూడవచ్చు.

భారతీయ రిజర్వ్ బాంక్ మూడవ గవర్నర్, 1943, ఆగష్టు 11 నుంచి 1949, జూన్ 30 వరకు ఈ పదవిని నిర్వహించారు. ఆ తర్వాత దేశ్‌మఖ్ భారత దేశానికి ఆర్థిక మంత్రిగా నియమితులైనారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధిలో సంవత్సరానికి 30వేల డాలర్ల వేతనం కాదని దేశసేవకే తన జీవితాన్ని ఆయన అంకితం చేసిన గొప్ప



సామాజిక సేవకుడు. ప్లానింగ్ కమిటీ సభ్యుడుగా ఉంటూనే ఆర్థికమంత్రిగా ఉన్నా ప్రతిభాశాలి. బొంబాయి నగరాన్ని కేంద్రం అధీనంలో ఉంచడం ఇష్టపడక దేశ్‌ముఖ్ మంత్రి పదవికి రాజీనామా చేసిన నిబద్ధత కలిగిన రాజకీయ నాయకులు.

భారత ఆర్థికమంత్రులలో సి.డి. దేశ్‌ముఖ్ అత్యంత ప్రతిభా వంతుడు. ఆయన హయాంలో దేశంలో విదేశీ మారక కొరతలేదు. లోటు బడ్జెటు ప్రస్తావన రాలేదు. ద్రవ్యోల్బణం రేటు వెర్రితలలు వేయలేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో మన రూపాయి విలువ తగ్గలేదు.

ఇండియన్ సివిల్ సర్వీస్ సభ్యుడైన దేశ్‌ముఖ్ కు 1939 నుంచే రిజర్వ్ బ్యాంక్తో సంబంధం ఉంది. 1941లో రిజర్వ్ బ్యాంక్ డిప్యూటి గవర్నర్ గా నియమించ బడ్డారు. 1943లో. ఆ తర్వాత జేమ్స్ టేలర్ నుంచి 3 వ గవర్నర్ గా బాధ్యతలు తీసుకున్నారు. దేశ్‌ముఖ్ గవర్నర్ గా ఉన్న సమయంలో ప్రపంచంలో ముఖ్యమైన ఆర్థిక పరిణామాలు సంభవించాయి.

1943లో రిజర్వు బ్యాంకు గవర్నర్ టెయిలర్ మరణించగా, డిప్యూటీ గవర్నరుగా ఉన్న సి.డి. దేశ్‌ముఖ్‌ని ఏకగ్రీవంగా గవర్నరుగా ఎన్నుకున్నారు. రిజర్వు బ్యాంక్ గవర్నరుగా దేశ్‌ముఖ్ దేశానికి ఎంతో సేవ చేశారు.

జూలై 1944లో జరిగిన బ్రెట్టన్ వుడ్స్ సమావేశంలో అతడు కూడా భారత దేశం తరఫునన పాల్గొన్నారు. ఈ సమావేశమే అంతర్జాతీయ ద్రవ్య సంస్థ (IMF), ప్రపంచ బ్యాంకు (IIBRD) ఏర్పడడానికి కారణ మైంది. ఈ రెండు సంస్థల లోనూ దేశ్‌ముఖ్ బోర్డ్ ఆఫ్ గవర్నర్ గా పదేళ్ళ పాటు పనిచేశారు. 1950లో పారిస్లో జరిగిన ఈ రెండు సంస్థల వార్షిక సంయుక్త సమావేశంలో ఇతడు చైర్మెన్ గా వ్యవహరించారు.

1945లో సిమ్లా సమావేశంలో వైస్రాయ్ సభ సభ్యులంతా భారతీయులే ఉండాలని తీర్మానించారు. ఆ జాబితాలో ఆర్థిక సభ్యుడుగా దేశ్‌ముఖ్ పేరు వేయాలని ప్రయత్నించారు. కానీ దేశ్‌ముఖ్ తనకు రాజకీయాలు పడవని తప్పించు కున్నారు. 1950లో ప్లానింగ్ కమిషన్ ఏర్పడింది. ఆ బాధ్యత దేశ్‌ముఖ్ మీద పడింది. అదే సంవత్సరం డా. జాన్ మత్తయ్ ఆర్థికమంత్రిగా రాజీనామా ఇచ్చినప్పుడు దేశ్‌ముఖ్ ఆ స్థానం పొందారు. ప్లానింగ్ కమిటీ సభ్యుడుగా ఉంటూనే ఆర్థికమంత్రిగా ఉన్నారు.

1953 జనవరి 22న దేశ్‌ముఖ్ వివాహం దుర్గాబాయితో జరిగింది. అది దేశంలో గొప్ప సంచలనం సృష్టించింది. వారి పెళ్లిపత్రంపై నెహ్రూ, కృపలానీ దంపతులు సాక్షులుగా సంతకాలు చేశారు.

దుర్గాబాయ్‌తో వివాహం జరిగిన తర్వాత మొదటి జన్మదినాన్ని ఆయన తన ఇంట్లో చాలా నిరాడంబరంగా జరుపు కున్నారు. ఈ సంగతి నెహ్రూకు తెలిసి, తీరిక చేసుకొని నెహ్రూ వాళ్ల ఇంటికి వెళ్లారట. 'ఏం దుర్గాబాయ్! దేశ్‌ముఖ్ నీ భర్తే కావచ్చు.. నా క్యాబినెట్ మంత్రి సుమా!' అని చమత్కరించారట. ఆ దంపతులు ఇచ్చిన టీ బిస్కెట్ తీసుకుని నెహ్రూ మందహాసంతో వెళ్లిపోయారట. ఇలాంటి ఆప్యాయత ఈ రోజుల్లో కనిపించడం అరుదు. తన నియోజకవర్గం ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా బొంబాయి నగరాన్ని కేంద్రం అధీనంలో ఉంచడం ఇష్టపడక దేశ్‌ముఖ్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఆయన ఢిల్లీ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గా ఆరేళ్లు చేశారు.

దేశ్‌ముఖ్ సేవలను అంతర్జాతీయ ద్రవ్యనిధి వినియోగించు కోవాలని కోరినప్పుడు అందుకు ఆయన అంగీకరించ లేదు. అప్పటికే దేశ్‌ముఖ్ దంపతులు సంక్షేమ కార్యక్రమాలను దేశమంతా విస్తరించి ఉన్నారు. సంవత్సరానికి 30వేల డాలర్ల వేతనం కాదని దేశసేవకే తన జీవితాన్ని ఆయన అంకితం చేశారు. ఇన్ని ఉద్యోగాలు చేసిన ఆయన ఎల్లప్పుడూ నిర్ధనుడే. కూడబెట్టిన ధనమంతా పూణేలో ఉన్న ఇల్లు మాత్రమే.

1952లో దేశ్‌ముఖ్ విద్యనభ్యసించిన కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయపు జేసస్ కళాశాల నుంచి గౌరవ ఫెలోగా ఎన్నికైనారు.

1959లో ప్రభుత్వ సర్వీసు రంగంలో రామన్ మెగ్సేసే అవార్డును పిలిప్పీన్స్ కు చెందిన జోస్ అగ్విలార్ తో కల్సి సంయుక్తంగా పొందారు.

1975లో భారత ప్రభుత్వం పద్మ విభూషణ పురస్కారంతో సత్కరించగా, అదే సంవత్సరం ఆయన సతీమణి దుర్గాబాయి.

దేశ్‌ముఖ్ కూడా పద్మ విభూషణ్ పొందడం, భార్యా భర్తలు ఇద్దరూ ఒకే ఏడాది పురస్కార గ్రహీతలు కావడం విశేషం. 1982, అక్టోబరు 2న మరణించారు.




-ఆర్కె సంగనభట్ల
9440595494

# నేడు గోదాదేవికి కళ్యాణోత్సవాలు

## ఆండాళ్ పాశురాలే తిరుప్పావై ప్రవచనాలు

## నేటితో ముగియనున్న ధనుర్మాసోత్సవాలు

**శ్రీరంగం,జనవరి13:** ధనుర్మాస ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి. ఆలయాల్లో నేడు గోదా కళ్యాణ్యాలు విరివిగా జరుగుతాయి. శ్రీరంగంలో గోదా కళ్యాణానికి ఉన్నప్రత్యేకతే వేరు ఇక్కడ శనివారం గోదా కళ్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు. శ్రీ వెల్లిపుత్తూరు పట్టణంలో విష్ణుచిత్తుడనే మహాభక్తుడి కుమార్తె శ్రీఆండాళ్. తల్లిదండ్రులు పెట్టిన నామం గోదా. ఆమె అయోనిజ. శ్రీకృష్ణుడంటే అపరిమితమైన భక్తి. ఎంతలా అంటే భగవానుడి కోసం గుచ్చిన మాలికలు– ఆయనకు తగినట్లు ఉన్నాయా? లేదా? అనే సందేహంతో ముందు తాను ధరించి చూసేది. ఒక రోజు విష్ణుచిత్తుడు ఆమెను భగవత్‌మాలలు ధరించి ఉన్నప్పుడు చూశాడు. తీవ్ర ఆగ్రహంతో ఆమెను దండించాడు. పెరుమాళ్లకు ఆ హారాలను పంపలేదు. ఆ రోజు రాత్రి స్వామి స్వయంగా విష్ణుచిత్తుడి కలలోకి వచ్చి, శ్రీఆండాళ్ ధరించిన మాలికలను పంపమని ఆజ్ఞాపించాడు. సాక్షాత్తు నారాయణుడినే రక్షించటానికి ప్రయత్నించిన తల్లి కాబట్టి ఆమె శ్రీఆండాళ్ అయింది. భగవంతుడిని పొందటానికి రేపల్లెలో గోపికలు చేసిన శ్రీ కాత్యాయనీ వ్రతాన్ని అనుసరిస్తూ 30 రోజులు శ్రీఆండాళ్ ఒక వ్రతాన్ని ఆచరించింది. రోజుకొక పాటను ఆశువుగా స్వామి ముందు గానం చేసింది. తన ఊరే గోకులముగా, తోటివారంతా గోపీజనముగా, స్వామి మందిరం నందనందుని భవంతిగా, తానే గోపెమ్మగా గోదా చేసిన నాదస్తుతిలోంచి వచ్చినవే పాశురాలు. ఇలా ధనుర్మాసంలో ప్రతి వైష్ణవాలయంలో పాశు రాలను రోజు పఠిస్తూ పూజించి చిరకు గోదా కళ్యాణంతో ముగిస్తారు. కొన్నిచోట్ల భోగిరోజు, మరికొన్నిచోట్ల మకర సంక్రాంతి రోజు గోదా కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో ధనుర్మాసోత్సవాలు ముగుస్తాయి. గోపికా బాలికలను లేపుతూ గోదాదేవి కృష్ణుడి అంతఃస్వరూపాన్ని వివరిస్తోంది. నువ్వు తప్ప మిగిలినవారందరూ స్వామి సేవకై సిద్ధపడు తున్నారు.. అని తొందరపెడుతుంది. రోజుకో పాశురంలో గోపిక అనేక విషయాలను వివరిస్తూ వస్తుంటుంది. ఆమె ఒక అలౌకికమైన స్థితిలో ఉంటుంది. కృష్ణుడి కూడా స్పందించదు. పరమయోగులకు మాత్రమే సాధ్యమయిన అలాంటి అలౌకిక స్థితిని పొందిన ఆ గోపికను నిద్ర లేవమని గోదాదేవి ప్రార్థిస్తుంది. జీవిత రహస్యాలను వివరిస్తూ– లోక విలక్షణమైన సాత్విక నిద్ర నుంచి గోపికను లేవమని గోదా దేవి ప్రార్థిస్తుంది. గోదా తొలి పాశురంలో గొల్లపడుచులకు వ్రతం గురించి వివరిస్తుంది. మార్గశిర మాసంలో యశోదమ్మ ముద్దుల తనయుడి ప్రేమను పొందటానికి అనువైన కాలమని విశదీకరిస్తుంది. రెండో పాశురంలో శ్రీకృష్ణుడి పరివారమెవరో పేర్కొంటోంది. నల్లనయ్యను పొందాలనుకున్నవారంతా ఈ వ్రతానుష్ఠానానికి యోగ్యులే.గొల్లతనం, స్త్రీత్వం, యవ్వనం, సంపదలనే భావనలేమిటో రెండో పాశురంలో శ్రీఆండాళ్ చెబుతుంది. గొల్లతనమంటే నారాయణుడు మనకిచ్చిన లక్షణాలు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా ప్రవర్తించటం శ్రీకృష్ణుడి సేవకు అంకితం కావటం యవ్వనం. శ్రీకృష్ణాగ్రహం తప్ప వేరేమి కోరకపోవటం సంపద. ఇవి ఉన్నవారంతా శ్రీకృష్ణపరివారమే. ఇక మూడో పాశురంలో వ్రతం చేయటం వల్ల కలిగే లాభాలను వివరిస్తుంది. ఈ వ్రతం వల్ల దేహాత్మాభిమానం, స్వాతంత్య భావన, పరదాస్యం, స్వరక్షణ స్వాన్వయము, బంధులోలత, విషయవిలాసాలనే ఆరు దోషాలు తొలగిపోతాయి. జ్ఞానమనే పంట పండుతుంది. నాలుగో పాశురంలో నారాయణుడికి ప్రణమిల్లే వరుణదేవుడిని వానలు కురిపించమని అభ్యర్థిస్తుంది. ఐదవ పాశురంలో అర్చామూర్తిని ఎలా పిలవాలో, ఎంతవాడై ఆలయాలల్లోకి వస్తాడో, ఏ పేర్లతో కీర్తిస్తే మన సకల పాపరాశిని పటాపంచలు చేస్తాడో, సమస్త పుణ్య ఫలాలు ప్రసాదిస్తాడో బహిర్గతం చేస్తుంది. ఆరవ పాశురంలో పదిమంది గోపికలకు బాహ్య పరిస్థితులు తెలియజేస్తూ కృష్ణానుభవానికి మేల్కొలుపుతుంది. ఏడవ పాశురంలో ఉదయం అవుతోందని తెలియజేసే పరిస్థితులను వివరిస్తూ.. తొలి గోపికను మేల్కొలుపుతుంది. ఇలా 18 పాశురాలలో కృష్ణతత్వాన్ని బోధిస్తుంది. ఇక్కడే గోదాదేవి శ్రీకృష్ణుడిలో అంతర్లీనమై పోతుంది. సన్మార్గంలో ప్రయాణించే మానవుడు మూడు అంశాలను విధిగా పాటించాలి. వీటిలో మొదటిది శ్రవణం. రెండోది మననం. మూడోది ఆచరణ. ఈ మూడింటినీ ఈ 30 పాశురాల్లో వివరించింది గోదాదేవి. పాశురాలలోని పరమార్థాన్ని విడమరుస్తూ భక్తుడికి,భగవంతుడికి ఉన్న బంధాన్ని అనుబందాన్ని గోదాదేవీ చెలికత్తల ద్వారా వివరిస్తుంది.



# భోగిమంటల ప్రత్యేకతే వేరు

మన సంస్కృతిలో ప్రతి పండుగ సారాంశం ఇతరుల మేలు కోరడమే. పంటలు ఇళ్లకు చేరే కాలంలో వచ్చే సంక్రాంతి కూడా అలాంటిదే. రైతులు తమ పొలంలో పని చేసిన కూలీలకు, అవసరార్థులకు తోచినంత ధాన్యం ఆత్మీయంగా దానం చేస్తారు. ఈ సయయంలోనే ఊరూరా తిరిగే హరిదాసులు, గంగిరెద్దులవాళ్లు, బుడబుక్కలవాళ్లకూ ఎంతో కొంత సమర్పించుకుంటారు. సంక్రాంతి సంబరం నాలుగు రోజుల పాటు కొనసాగుతుంది. తొలిరోజు భోగి, రెండో రోజు మకర సంక్రాంతి, మూడో రోజు కనుమ, నాలుగో రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. మొదటి రోజున భోగి. శ్రీ రంగనాథుడు గోదాదేవిని వివాహం చేసుకుని భోగభాగ్యాలు ప్రసాదించినందున 'భోగి' ఏర్పడిందనేది ప్రసిద్ధం. భోగి నాడు తెల్లవారుజామునే భోగిపిడకలతో మంటలు వేసి.. ఇంట్లోని పనికిరాని సామాన్లు ఆ మంటలో వేస్తారు. పాత పీడలు తొలగిపోయి నూతనత్వానికి స్వాగతం పలకడం ఇందులోని అంతరార్థం. అదేరోజు సాయంత్రం పిల్లలకు భోగిపండ్లు పోస్తారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైన రేగుపళ్లను తలపై నుంచి పోయడం ద్వారా చిన్నారులకు శ్రీమన్నారాయణుడి అనుగ్రహం లభిస్తుందని విశ్వసిస్తారు. వ్యవసాయంతో ముడిపడిన నాలుగు రోజుల పండుగ సంక్రాంతి. పాడిపంటలకు, మనుషులకు ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది. సంక్రాంతి పండుగ రైతన్నకు సంబంధించినదిగా గుర్తించాలి. పంటలు చేతికొచ్చిన వేళ.. ప్రతి పల్లె మురిసిపోతుంది. ఇళ్ల ముందు రంగవల్లులు, ఇంటి లోపల పిండివంటలు, ఆకాశంలో గాలిపటాలు, బసవన్నల ఆటలు, హరిదాసుల పాటలు.. సంక్రాంతి సంరంభం అంతాఇంతా కాదు. సత్యనిష్ట మానవ ధర్మంగా ఉండాలి. మానవులు తమ ధర్మం ఆచరించాలని ఆర్షవాక్కు. ఎలాంటి వాయిదాలకూ ఆస్కారం ఇవ్వకుండా దైవ, ధర్మకార్యాలు ఆచరించాలి. రెండో రోజు సంక్రాంతి. ప్రతి లోగిలి ధాన్యరాసులతో తులతూగాలని కోరుకునే పండుగ ఇది. కొన్ని ప్రాంతాల్లో గౌరీదేవిని పూజించి పసుపు, కుంకుమలు ముత్తైదువులకు ఇచ్చే సంప్రదాయం ఉంది. ఈ రోజున ప్రతి లోగిలి ముగ్గులతో కళకళలాడుతుంది. తమ ఇంట్లో పాడిపంటలు సమృద్ధిగా కొలువుదీరాలని కోరుతూ పాలు పొంగిస్తుంటారు. ఇంటి లోపల ప్రధాన ద్వారానికి ఎదుట ఆవు పిడకలు పేర్చి.. వాటిపై మట్టి పాత్రలో పాలు తీసుకుని ఉంచుతారు. పాలు పొంగిన తర్వాత.. ఆ పాలతో పాయసం చేసుకుని భగవంతు నికి నివేదన చేస్తారు. మూడో రోజైన కనుమ కర్షకుల పండుగ. పశువుల కొట్టాలను శుభ్రం చేస్తారు.



పశువుల ను అందంగా అలంకరించి పూజిస్తారు. పశువుల పాకలోనే పొంగలి వండి భగవంతుడికి నైవేద్యంగా సమర్పి స్తారు. అనంతరం ఆ పొంగలిని పొలాల్లో చల్లుతారు. ఇలా చేస్తే.. పంటలు బాగా పండుతాయని నమ్ము తారు. కనుమ మర్నాడు ముక్కనుమ జరుపుకుంటారు. ఈ రోజున కొత్తగా పెళ్లి అయిన మహిళలు 'సావిత్రి గౌరి వ్రతం ఆచరిస్తారు. అంటే బొమ్మల నోము పడతారు. ముక్కనుమ నాడు సావిత్రి గౌరి వ్రతం ఆచరించే మహిళలకు సౌభాగ్యం కలుగుతుందని విశ్వసిస్తారు.

# గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవర కరుణాకర్ మృతి

### సంతాపం ప్రకటించిన బిజెపి నేతలు, కిషన్ రెడ్డి

హైదరాబాద్,జనవరి13(ప్రజామంటలు): గుడిమల్కాపూర్ కార్పొరేటర్, బీజేపీ నేత దేవర కరుణాకర్ అనారోగ్యంతో చనిపోయారు. గతరాత్రి ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు ఆయనను బంజారాహిల్స్ లోని సిటీన్యూరో ఆసుపత్రిలో చేర్పించారు. ఆస్పుపత్రిలో చేరిన కొద్దిసేప టికి కరుణాకర్ చనిపోయినట్లు డాక్టర్లు వెల్లడించారు. దీంతో దేవర కరుణాకర్ ను చూసేందుకు ఆయన అభిమానులు, పార్టీ నేతలు హాస్పిటల్ వద్ద క్యూ కట్టారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి కూడా ఆసుపత్రికి చేరుకున్నారు. గుడిమల్కాపూర్ డివిజన్ నుంచి దేవర కరుణాకర్ మూడు సార్లు కార్పొరేటర్ గా గెలుపొందారు. గతంలో ఆయన కూతురు భవాని (29) కరోనాతో మృతి చెందారు. ఆమెకు భర్త కార్తీక్, ఓ బాబు ఉన్నాడు. కరుణాకర్ మృతిపై బిజెపి నేతలు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంతాపం తెలిపారు. గుడిమల్కాపూర్ కార్పొరేటర్, బీజేపీ నేత దేవర



కరుణాకర్ మృతిపట్ల ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రెండుసార్లు కార్పొరేటర్ గా పనిచేసిన కరుణాకర్ .. ప్రజలందరికీ సేవ చేయాలన్న దృక్పథంతో ఉన్న వ్యక్తి అని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలు గౌరవించి ఆత్మీయంగా పిలుచుకునే వ్యక్తి లేడనే వార్త తనని బాధిస్తోందని సంజయ్ తెలిపారు. కరోనా సమయంలో కరుణాకర్ పేద ప్రజలకు అన్ని రకాలుగా అండగా నిలిచారని సంజయ్ గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర మరువులేదని సంజయ్ చెప్పారు. కార్పొరేటర్ కరుణాకర్ చనిపోవడం బాధాకరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పార్టీ తరపునే కాకుండా వ్యక్తిగతంగానూ సేవా కార్యక్రమాలు కూడా చేసేవారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. బోజగుట్టలో పేద ప్రజల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడారన్నారు. బీజేపీ ఒక మంచి, క్రమశిక్షణ కలిగిన నాయకుడిని కోల్పోయిందన్నారు. బీజేపీతో కరుణాకర్‌కు ఉన్న బంధం విడదీయలేనిదని తెలిపారు.

# దేశప్రజల కోసమే బిఆర్ఎస్‌గా మార్పు

## ఖమ్మం సభను విజయవంతం చేయాలి

## సత్తుపల్లి సన్నాహక సభలో మాజీమంత్రి తుమ్మల

ఖమ్మం,జనవరి13(ప్రజామంటలు): దేశప్రజల కోసమే సీఎం కేసీఆర్ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చారని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలంతా సంతోషంగా ఉన్నారని చెప్పారు. 24 గంటల విద్యుత్, ఇంటింటికీ తాగునీరు అందిస్తున్న ఘనత



కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు కరెంట్, తాగు, సాగునీటి సమస్య తీవ్రంగా ఉండేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప పరిష్కారం చూపారని వెల్లడించారు. ఈ నెల 18న ఖమ్మంలో బీఆర్ఎస్ నిర్వహించనున్న భారీ బహిరంగ సభ సన్నాహక సమావేశంలో సత్తుపల్లిలో జరిగింది. ఆ సభలో తుమ్మల మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానీ పథకాలు తెలంగాణలో అమలవు తున్నాయని అన్నారు. కొన్ని పార్టీలు మతాలు, కులాల మధ్య చిచ్చుపెడుతున్నాయని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ సభ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాల్లో నిర్వహించే ఈ సభ చరిత్రలో నిలవాలని ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్ కోసం పనిచేయాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచించారు. కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణికి నిధుల కేటాయింపుపై ప్రతిపక్షాల నుంచి వస్తున్న ఆరోపణలు అవాస్తవమని కొట్టిపారేశారు. సత్తుపల్లిలో శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక అంశాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తే వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. ఏ ఒక్క నాయకుడినీ పార్టీ వదులుకోబోదని స్పష్టం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 350 కోట్లు ఖర్చుపెట్టామని సండ్ర తెలిపారు. కరోనా సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలను ఆపలేదన్నారు. మూడేళ్లలో నియోజకవర్గంలో రూ.17 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్?ను లబ్దిదారులకు అందించామని చెప్పారు. సత్తుపల్లిలో 8,500 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్‌లను పంపిణీ చేశామని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. ప్రజలకు మంచి చేయాలని ఆలోచన ఉన్న నాయకులే బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారని చెప్పారు. ఈనెల 18న జరిగే ఖమ్మం సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఖమ్మంలో ఈ నెల 18న జరిగే సభ కోసం సన్నాహక సమావేశాలునిర్వహిస్తున్నారు. కేసీఆర్ సత్తా ఏంటో ఖమ్మం సభ ద్వారా దేశానికి చాటి చెప్పాలని కార్యకర్తలకు సూచించారు. ఢిల్లీ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులతో పాటు పలువురు జాతీయస్థాయి నాయకులు సభకు హాజరవుతారు.

# ఆర్టీసీకి పెరగనున్న ఆదాయం

## ఉమ్మడి జిల్లా నుంచి పలు ప్రాంతాలకు బస్సులు



ఆదిలాబాద్,జనవరి13(ప్రజామంటలు): ఆదిలాబాద్ రీజియన్‌లో సంక్రాంతి పండగ వారం రోజుల్లో భారీగా ఆదాయం సమకూరిందని తెలుస్తోంది. ఈ సారి కూడా పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. అదనపు సర్వీసులు నడుపుతుండగా.. తిరుగు ప్రయాణంలో ఈనెల 16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీని బట్టి అప్పటికప్పుడు మరిన్ని బస్సులను పెంచేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. ఆదిలాబాద్ రీజియన్ పరిధిలో ఉన్న డిపోల నుంచి రాష్ట్ర రాజధాని మరిన్ని సర్వీసులను నడుపుతున్నారు. నిర్మల్ ,మంచిర్యాల, కాగజ్‌నగర్, సిర్పూర్(టి), బెల్లంపల్లి, మందమర్రి, బాసర ప్రాంతాలకు రైలు సౌకర్యం ఉంది. రైళ్లలోనూ తమ స్వస్థలాలకు చేరేందుకు ప్రయాణికులు పెద్ద ఎత్తున వరుస కడుతున్నారు. దీంతో ఆయా రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిటకిట లాడుతున్నాయి. సాధారణ రోజుల్లో హైదరాబాద్‌నుంచి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు 500-600 వరకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు నడుస్తుంటాయి. అదే సంక్రాంతికి ముందు మూడురోజులు ఆ సంఖ్య ఇంకా పెరుగుతుంది. ఆర్టీసీ కూడా ప్రత్యేక బస్సులు వేసినా సరిపోని పరిస్థితి. దీంతో పలు ప్రైవేటు ట్రావెల్స్ అడ్డగోలుగా ధరలు పెంచడం సామాన్య ప్రయాణికులకు పెనుభారంగా మారింది. రవాణాశాఖకు ఛార్జీలు ఎగవేసేందుకు తప్పుడు మార్గాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న నిర్వాహకులు ప్రతి స్టేజీలో ఆపుతూ ప్రయాణికులను ఎక్కించుకుంటు న్నాయి. ఉన్నతాధికారులు ప్రమాదాలు జరిగిన సమయాల్లో హడావుడి చేయడం, తర్వాత చేతులు దులిపేసు కోవడం సర్వసాధారణమైందనే విమర్శలున్నాయి. పలు ప్రైవేటు ట్రావెల్స్ నిబంధనలను గాలికి వదిలేస్తున్నాయి.

# టిడిపితో పొత్తు పెట్టుకునే అవసరం లేదు

### ఊహగానాలపై బిజెపి నేత ఇంద్రసేనారెడ్డి

హైదరాబాద్,జనవరి13(ప్రజామంటలు): రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంతో పొత్తు పెట్టుకునే అవసరం బీజేపీకి లేదని పార్టీ సీనియర్ నేత ఇంద్రసేనారెడ్డి అన్నారు. రాష్ట్రంలో కనీసం బలం లేని పార్టీలతో పొత్తు పెట్టుకోవాలని కొంతమంది కల్పిత వార్తలు రాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీతో బీజేపీ పొత్తు కోసం ఆలోచిస్తోందని తరుణ్ చుగ్ మాట్లాడినట్లు వచ్చిన వార్తలు ఏమాత్రం వాస్తవం కాదని కొట్టి పారేశారు. దీని కంటే పచ్చి అబద్ధం ఏదీ లేదని తేల్చేశారు. టీడీపీతో పొత్తుకు సంబంధించి తాను ఎలాంటి వ్యాఖ్యలు



చేయలేదని తరుణ్ చుగ్ ఇప్పటికే వివరణ ఇచ్చారని చెప్పారు. టీడీపీతో బీజేపీ పొత్తు వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గతంలో పొత్తులతోనే తాము నష్టపోయామనే అభిప్రాయం పార్టీలో చర్చ జరుగుతోందని చెప్పారు. సామాన్య కార్యకర్తలు కూడా ఇలాంటి ఆలోచన చేయడం లేదన్నారు. తప్పుడు వార్తలు రాసే సంస్థల విశ్వసనీయత పోతుందంటూ చురకలంటించారు. పొత్తులకు వెళ్లేందుకు బీజేపీ సిద్ధంగా లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీ గెలుపు ఖాయమని ఇంద్రసేనారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ను ఇంటికి పంపి ప్రధాని మోడీ నాయకత్వంలోని బీజేపీని గెలిపించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# హెచ్చార్సీని ఆశ్రయించిన కామారెడ్డి రైతులు

## కలెక్టర్, పోలీసులపై చర్యలకు వినతి

కామారెడ్డి,జనవరి13(ప్రజామంటలు): కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌ను వ్యతిరేకి స్తున్న రైతులు తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తున్నారు. తాజాగా హెచ్చార్సీని ఆశ్రయించి.. తమ గోడును వెళ్లబోసుకున్నారు. రైతులకు అన్యాయం చేసిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్, తమపై విచక్షణ రహితంగా లాఠీలతో కొట్టిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ ను కోరారు. కామారెడ్డి మాస్టర్ ఎ÷-లాన్ కు వ్యతిరేకంగా తాము నిరసన వ్యక్తం చేస్తుంటే పోలీసులు అమర్యాదగా ప్రవర్తించారని ఫిర్యాదు చేశారు.తమకు ఎలాంటి సమాచారం లేకుండానే మాస్టర్ ఎలాన్‌లో భాగంగా తమ భూములను లాక్కోవడం సరైన పద్ధతా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ పని చేస్తున్నారని ఆరోపించారు. తమపై దాడికి కారణమైన జిల్లా కలెక్టర్, పోలీసులపై కఠిన చర్యలు తీసుకుని, తమకు న్యాయం చేయాలని కామారెడ్డి మాస్టర్ ఎలాన్‌ను వ్యతిరేకిస్తున్న రైతులు వేడుకున్నారు.



# డబుల్ ఇళ్లపేరుతో పేదలను మోసం చేస్తున్న సర్కార్

### బియ్యం అక్రమ వ్యాపారంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

### కెసిఆర్ ముందు వేములది బానిస బతుకు

### ఎంపి ధర్మపురి అర్వింద్ విమర్శలు



నిజామాబాద్,జనవరి13(ప్రజామంటలు): బియ్యం అక్రమ వ్యాపారంలో జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు భాగస్వాములుగా ఉన్నారని నిజామాబాద్ బీజేపీ ఎంపీ అర్వింద్ ఆరోపించారు. డబుల్ బెడ్ రూంల నినాదం కేవలం కేసీఆర్ మాయ అని విమర్శించారు. బీఆరెస్ ప్రభుత్వం ఇల్లు కట్టిస్తోందన్న ఆశను ప్రజలు వదులుకోవలసిందని, డబుల్ బెడ్ రూం నిధులు పక్కదారికి మళ్ళాయని చెప్పారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి కేసీఆర్ బానిస అన్న అర్వింద్... కేసీఆర్, హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డిలు డబుల్ బెడ్ రూంల నిధులు స్వాహా చేశారన్నారు. కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ పంపిణీలో పక్షపాతం వహించడం సిగ్గు చేటని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బాజిరెడ్డి గోవర్ధన్ 4 సార్లు ఎమ్మెల్యే ఎలా అయ్యాడో అర్థం కావటం లేదని సెటైరికల్ కామెంట్స్ చేశారు. తమ పార్టీ కార్యకర్తలకు సీఎంఆర్ఎఫ్ రావటం లేదు కాబట్టే తన ఫౌండేషన్ ద్వారా సాయం చేస్తున్నామని చెప్పారు. విద్య, వైద్యం, పెళ్లిళ్ల కోసం తన ఫౌండేషన్ పని చేస్తోందని స్పష్టం చేశారు. గెలుపోటములు సహజం.. కానీ కార్యకర్తలకు అండగా ఉండటమే బీజేపీ నేతల కర్తవ్యమని తెలిపారు. బీజేపీ నేతలు ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. 8 ఏళ్లల్లో ఒక్క ఇండస్ట్రీ రాలేదని ఎంపీ అర్వింద్ ఆరోపించారు. మాస్టర్ ప్లాన్ ల పేరుతో ప్రజలను, రైతులను ఆగమాగం చేస్తున్నారని విమర్శించారు. భారతదేశంలో పుట్టిన ప్రతి ముస్లింకు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తామన్న ఆయన.. గత 3 ఏళ్లుగా పసుపు పంటకు దుంపకుల్ల వ్యాధి సోకి దిగుమతి తగ్గిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాస్తే పసుపు రైతులకు సాయం చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఎంఐఎస్ పథకం అమలు చేస్తే రైతులకు లాభం చేకూరుతుందన్న ఎంపీ.. కానీ కేంద్రానికి పేరొస్తుందని కేసీఆర్ కేంద్ర పథకాలు అమలు చేయటం లేదని ఆరోపించారు. టీఆర్ఎస్ నేతలకు ఓట్లు వేసే బదులు ఇంట్లో కూర్చోవడం బెటర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ముస్లింలను ఓటు బ్యాంకుగా మార్చిందని, ముస్లింలను అధికంగా దోచుకుంది టీఆర్ఎస్ నేతలేనని విమర్శించారు. బాజిరెడ్డి గోవర్ధన్ 4 సార్లు ఎమ్మెల్యే ఎలా అయ్యాడో అర్థం కావటం లేదని సెటైర్లు వేశారు. బీజేపీ కార్యకర్తలకు సీఎంఆర్ఎఫ్ రావటం లేదు కాబట్టే తన ఫౌండేషన్ ద్వారా సాయం చేస్తున్నామని చెప్పారు. విద్య, వైద్యం, పెళ్లిళ్ల కోసం తన ఫౌండేషన్ పని చేస్తోందని స్పష్టం చేశారు.

ఎన్నికల్లో గెలుపోటములు సహజమన్నారు. కానీ కార్యకర్తలకు అండగా ఉండటమే బీజేపీ నేతల కర్తవ్యమని తెలిపారు. బీజేపీ నేతలు ప్రజల్లో ఉండాలని ఎంపీ అర్వింద్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎంఐఎస్ పథకం అమలు చేస్తే రైతులకు లాభం చేకూరుతుందన్న ఎంపీ.. కేంద్రానికి పేరొస్తుందనే కేసీఆర్ కేంద్ర పథకాలు అమలు చేయటం లేదని ఆరోపించారు. టీఆర్ఎస్ నేతలకు ఓట్లు వేసే బదులు ఇంట్లో కూర్చోవడం బెటర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ముస్లింలను ఓటు బ్యాంకుగా మార్చారని మండిపడ్డారు. ముస్లింలను అధికంగా దోచుకుంది బీఆర్ఎస్ నేతలేనని విమర్శించారు.

# చనకా-కొరాటకు పర్యావరణ అనుమతులు

హైదరాబాద్, జనవరి13(ప్రజామంటలు): ఇప్పటికే పలు సాగునీటి ప్రాజెక్టు లను పూర్తి చేసుకుని, చివరి ఎకరా వరకు నీరందిస్తున్న తెలంగాణ సాగునీటి రంగంలో మరో ముందడుగు పడింది. ఛనాక-కొరాట బ్యారేజీకి పర్యావరణ అనుమతులు లభించాయి.

ఈ మేరకు కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అనుమతుల సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర జలవనరుల శాఖకు అధికారికంగా పంపింది. ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే ఆదిలాబాద్ జిల్లా తాంసీ, బేలా మండలాల్లోని 50 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. ఛనాక కొరాట బ్యారేజీకి టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.



# దేశంలో తెలంగాణ నమూనాపై సర్వత్రా చర్చ

### ఖమ్మం సభతో దేశానికి తెలంగాణ సత్తా చాటుతాం : సన్నాహక సమావేశంలో మంత్రి హరీష్ రావు

ఖమ్మం,జనవరి13(ప్రజామంటలు): ఖమ్మం సభతో తెలంగాణ, సీఎం కేసీఆర్ సత్తాను దేశానికి చాటాలని మంత్రి హరీశ్ రావు అన్నారు. బీఆర్‌కు ఈ సభ చాలా ముఖ్యమని చెప్పారు. ఇది జాతీయ రాజకీయాలను మలుపు తిప్పుతుందని వెల్లడించారు. దేశంలో తెలంగాణ నమూనాపై చర్చ జరుగుతున్నదని చెప్పారు. ఈ సభకు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ వంటి జాతీయ





స్థాయి నాయకులు వస్తున్నారని తెలిపారు. ఈ నెల 18న ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నది.

ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశానికి మంత్రి హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశంలో ఇంతకుముందెన్నడు ఇలాంటి సభ జరుగలేదని చెప్పారు. పాలేరు నుంచి 50 వేల మందకి తగ్గకుండా రావాలన్నారు. ఖమ్మం సభను విజయవంతం చేసిన తర్వాతనే తమకు నిజమైన పండుగ అని తెలిపారు. తెలంగాణ పథకాలను కేంద్రం కాపీ కొడుతున్నదని ఎద్దేవా చేశారు. మన రైతుబంధును కాపీ కొట్టిన కేంద్రం.. రైతులకు రూ.2 వేలు ఇస్తుందని చెప్పారు. నల్లచట్టాలను తెచ్చి 750 మంది రైతులను బీజేపీ పొట్టన పెట్టుకున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రధాని మోదీ ప్రభుత్వంలో రైతుల ఆదాయం రెట్టింపు కాలేదుకానీ.. పెట్టుబడి మాత్రం రెండింతలయ్యిందని విమర్శించారు. పాలేరు నియోజకవర్గంలో రెండు నదుల నీళ్లు పారుతున్నాయని చెప్పారు. ఇలా కృష్ణా, గోదావరి నదుల నీళ్లు పారే ఏకైక నియోజకవర్గం పాలేరేనని వెల్లడించారు. కాంగ్రెస్ హయాంలో నియోజకవర్గానికి ఒక్క చుక్క నీరుకూడా రాలేదని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో 9 నెలల్లోనే భక్తరామదాసు పూర్తి చేసుకున్నామన్నారు. ఈ ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని చెప్పారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు కూడా ఇక్కడికి వచ్చి రైతుల గురించి మాట్లాడుతున్నాడని విమర్శించారు. రైతులు ఉచిత విద్యుత్ అడిగితే పిట్టలను కాల్చినట్లు కాల్చిన నరరూప రాక్షసుడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు రైతుల గురించి మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగలా చేశారని వెల్లడించారు. పెట్టుబడి సాయం కింద రైతుల అకౌంట్లలో రూ.65 వేల కోట్లు జమచేశామన్నారు.

ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 95 వేల రైతు కుటుంబాలకు రైతుబీమా అందించామని, నీటి తిరువా రద్దుచేసి కాలువల ద్వారా నీళ్లు ఇస్తున్నామని చెప్పారు. పాపాలు చేసిన పార్టీలకు దేశంలో స్థానం లేదన్నారు.

# కంటి సమస్యలతో ఏ ఒక్కరూ బాధపడొద్దు

### కంటివెలుగు ద్వారా చికిత్స చేయించుకోవాలి

### నగరవాసులకు మంత్రి తలసాని సూచన

హైదరాబాద్,జనవరి13(ప్రజామంటలు): తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 18 వ తేదీ నుంచి ప్రారంభించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నగర ప్రజలను కోరారు. అంధత్వంతో ఏ ఒక్కరూ బాధపడొద్దనే ఆలోచనతో ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. మొదటి విడత లో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో 1.54 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 50 లక్షల మందికి కంటి అద్దాలు అందజేసినట్లు పేర్కొన్నారు. రెండో విడత లో జూన్ 30 వ తేదీ వరకు నిర్వహించే కంటి వెలుగుకు హైదరాబాద్ జిల్లా పరిధిలో 115 కంటి పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తారని వివరించారు. పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అవసరాన్ని బట్టి అదనపు శిబిరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.





# ఎమ్మెల్సీ కవితతో తోట చంద్రశేఖర్ భేటీ

హైదరాబాద్,జనవరి13(ప్రజామంటలు): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, ఇతర నాయకులు రావెల కిశోర్ బాబు, పార్థసారథి కలిశారు. హైదరాబాద్‌లోని కవిత నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ఇతర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ కూడా పాల్గొన్నారు. ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్‌ను సీఎం కేసీఆర్ నియమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఏపీలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం పలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ రెండు, మూడుసార్లు సమావేశమై తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ నెల 18న ఖమ్మంలో జరగబోయే బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు ఏపీ నుంచి భారీ సంఖ్యలో జనాలు తరలివచ్చే అవకాశం ఉంది.

## జనగామ ఎమ్మెల్యే బరిలో యువ కెరటం

# ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవ

**జనగామ జనవరి 13 (ప్రజామంటలు):** అతని మాట యువతకు ఆదర్శం, అతని బాట సమాజానికి చైతన్యం. అత్యంత పిన్న వయసులోనే అనేక రంగాలలో తనదైన ముద్ర వేసుకుని బహుముఖ ప్రజ్ఞాశాలి, నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించిన మోహనకృష్ణ భార్గవ. బాల్యంలోనే వేదం, పౌరోహిత్యం వైపు అడుగువేసి, అతి తక్కువ కాలంలోనే గొప్ప పండితుడిగా గుర్తింపు పొందారు. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు తన కృషికి దాసోహమయాయి. పౌరోహిత్యం, అర్చకత్వం, జ్యోతిష్యం, సాహిత్యం, సామాజిక సేవ, రాజకీయ రంగాలలో చెరగని శాశ్వత స్థానాన్ని నెలకొల్పుకున్నారు.

ఎక్కలదేవి కళావతి – చక్రపాణి దంపతులకు ఐదవ సంతానంగా 1994 సంవత్సరంలో జనగామలో జన్మించారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకుని, టాప్ ర్యాంక్ స్టూడెంట్ గా నిలిచారు. ఆ కాలంలోనే తండ్రి పక్షవాతంతో మరణించడం, పరిస్థితుల రీత్యా చదువులకు స్వస్తి పలకాల్సివచ్చింది. ఉ.వే.ప. డా. శేషభట్టర్ వేంకటరమణాచార్యుల వారి వద్ద పౌరోహిత్యం, దేవాలయ అర్చకత్వం అభ్యసించి, ప్రముఖ శైవారాధ్య పండితశ్రేష్టులు రామగిరి నాగయ్యశాస్త్రి వద్ద జ్యోతిష్యశాస్త్రాన్ని, తి,తి,దే వేదపాఠశాలలో ఆచార్య పూర్తి చేసిన డా. తిప్పావఝ్ఝుల శాయికృష్ణ శర్మ వద్ద ఆపస్థంభ సూత్రాలు, కంచి కామకోఠి పీఠ వేద పాఠశాలలో స్మార్తాంతం పూర్తి చేసుకున్న వెన్నంపల్లి నిశాంత్ శర్మ వద్ద స్మార్త పౌరోహిత్యం అభ్యసించారు. వేదము, పౌరోహిత్యం, జ్యోతిష్యశాస్త్రాలు అభ్యసిస్తూనే జనగామ కేంద్రంలోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో అర్చకులుగా బాధ్యతలు చేపట్టారు. జీతభత్యాలు లేకుండా 2009 నుండి నిస్వార్థ సేవలందిస్తూ దేవాలయ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ధర్మ ప్రచారానికి ముందుంటూ, మతమార్పిడులను అడ్డుకోవడానికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఒకవైపు అభ్యాసం, వైదిక యాజ్ఞిక క్రతువులు నిర్వహిస్తూ మరొకవైపు మధ్యలోనే నిలిచిపోయిన చదువులని కూడా కొనసాగించగలిగారు. సర్టిఫికేట్ ఇన్ ఆస్ట్రోలజీ, పి.జీ డిప్లోమా ఇన్ఆస్ట్రోలజీ,. జ్యోతిష్య విశారద, జ్యోతిష్య శిరోమణి,. జ్యోతిష్య మహర్షి – పరిశోధన., పి.హెచ్.డి ఇన్ ఆస్ట్రోలజీ,. ఎం.ఎ తెలుగు,. ఎం.ఎ. తత్వశాస్త్రం, ఎం.ఎ రాజనీతిశాస్త్రం పూర్తిచేశారు.

సామాజిక కవిగా, అభ్యుదయ రచయితగా మలుచుకొని పీడిత బలహీన వర్గాల గొంతుకయ్యారు. యుక్తవయస్సు నుండే ప్రజలకు సేవలందిస్తూ సామాజిక కార్యకర్తగా సేవారంగంలోకి అడుగుపెట్టారు, విస్తృత స్థాయిలో పర్యటిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సేవా సంఘాలను నిర్మించారు. అనేక సంఘాలలో ఉన్నత పదవులను అధిరోహించారు. చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు చేపట్టారు. తన కఠోర శ్రమతో అభ్యసించిన వేద విద్య సమాజానికి అందించాలని కాంక్షతో ఎంతోమంది విద్యార్థులకు బోధించి, పౌరోహితులు, అర్చకులు, జ్యోతిష్యులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించారు. 25 ఏళ్ల అతిపిన్న వయసు లోనే బహుజన రాష్ట్ర సమితి (బిఆర్ఎస్), నూతన పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసి యంగెస్ట్ ఎమ్మెల్యే కంటెస్టెంట్ గా నిలిచారు. 25 ఏళ్ల వయసులోనే జ్యోతిష్యశాస్త్రంలో పిహెచ్డి పూర్తి చేసి గోల్డ్ మెడల్ అందుకున్నారు. జ్యోతిష్య బయోగ్రఫీ, ఎ లెగసీ ఆఫ్ ఆస్ట్రోలజీ – సక్సెస్ స్టోరీస్ ఆఫ్ లెజండరీ ఆస్ట్రోలజర్స్" ప్రపంచ ప్రముఖ జ్యోతిష్య పండితుల జీవిత చరిత్రల పుస్తకంలో ప్రముఖ స్థానాన్ని పొందిన ఏకైక తెలంగాణ పండితుడిగా నిలిచారు. 2020 లో ఐఏఎఫ్ సంస్థ న్యూఢిల్లీ వేదికగా కేంద్రమంత్రి చేతుల మీదుగా "యూఎస్ఎ ఆస్ట్రోలాజికల్ ఫెల్లోషిప్"











విశ్వ విద్యాపీఠంలో అతిపిన్న వయసులో ఈ ఘనత సాధించాడని విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ప్రకటించారు. అతి తక్కువ వయసులోనే జ్యోతిష్య విశారద, జ్యోతిష్య శిరోమణి పూర్తి చేయగలిగారు. వీరి సామాజిక సేవలను గుర్తిస్తూ 2019లో బహుజన సాహిత్య అకాడమీ ప్రతిష్టాత్మకంగా "మహాత్మా జ్యోతీరావ్ పూలే జాతీయ పురస్కారం" ప్రకటించి, ముంబై వేదికగా ఘనంగా సత్కరించారు. 2016లో అఖిల భారత పద్మ బ్రాహ్మణ సంఘం అత్యున్నత "పురోహిత సార్వభౌమ" బిరుదు ప్రదానం చేశారు. ఐఏఎఫ్ అమెరికన్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన "వరల్డ్ ఆస్ట్రో ఇంటర్నేషన్ అవార్డ్ తో సత్కరించారు. 2021లో బెంగళూరు వేదికగా ప్రముఖ పీఠాధిపతులు, హైకోర్ట్ జడ్జ్ ల సమక్షంలో "జ్యోతిష్య రత్న" బిరుదుతో పాటుగా "ఇండో అమెరికన్ ఆస్ట్రోలాజికల్ అవార్డ్, సర్టిఫైడ్ ఆస్ట్రోలాజికల్ ప్రొఫీషియెన్సీ" పురస్కారాలతో గౌరవించారు. 18 ఏళ్ల అతిపిన్న వయసులోనే పలు కవితలు, రచనలతో గుర్తింపు పొందారు. చేనేత వర్గాల అభ్యున్నతి, అభివృద్ధి కోసం అనేక రచనలు చేసారు.

2015 లో ప్రారంభమైన పద్మాంజలి మాసపత్రిక తొలి ప్రచురణ నుండి మోహనకృష్ణ అనేక వ్యాసాలు, కవితలు ప్రచురించి ఆస్థాన రచయితగా నిలిచారు. పలు దిన, వార, మాస పత్రికల్లో తన అనేక కవితలు, వ్యాసాలు, విశ్లేషణలు, విమర్శలు, పరిశోధనలు ప్రచురితమయ్యాయి. అనేక కవిత్వ పోటీల్లో విజేతగా నిలిచారు, ఆర్ఎస్ఎన్ సామాజిక, సాహిత్య సంస్థ కవిత్వ పోటీలో విజేతగా నిలిచి రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి చేతుల మీదుగా "సాహిత్య పురస్కారం 2020" అందుకున్నారు. పలు జాతీయ సెమినార్లలో పత్రసమర్పణలు, ప్రసంగాలతో అనతికాలంలోనే అనేక పురస్కారాలు అందుకున్నారు. 2016లో తొలిపుస్తకం "శ్రీ భార్గవ పద్మశాలీ వంశ చరిత్ర %--% వైదిక సాంప్రదాయము" అనే చేనేత కుల పుట్టుపూర్వోత్తరాలు, సంస్కృతీ సాంప్రదాయాలను తెలిపే పుస్తకాన్ని ప్రచురించారు. 2018లో జ్యోతిష్య మహర్షి విద్యాభ్యాసంలో భాగంగా "సంతానలేమి – జ్యోతిష్యశాస్త్ర కారకత్వాలు" అనే అంశంపై పరిశోధన గ్రంధాన్ని సమర్పించారు. 2019 లో పిహెచ్డి పరిశోధనలో భాగంగా "ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం – జ్యోతిష్యశాస్త్ర ప్రభావం" అనే అంశంపై పరిశోధన సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించారు. 2021లో స్వీయ చేనేత కవితల సంపుటి "పోగుబంధం – ఏకాత్మక వచన కావ్యం" ప్రచురించారు. చేనేత సాహిత్యంపై కవిత్వ సంపుటి ప్రచురించిన అతిపిన్న వయస్కుడిగా కీర్తి సొంతం చేస్కున్నారు. జనగామ దిగ్గజ కవుల జాబితాలో చోటు దక్కించుకుంటూ జనగామ కీర్తిని చాటిచెప్పారు. అతి త్వరలో నైజాం పై బాంబుదాడి, సంతానలేమి – ఆస్ట్రోలాజికల్ రెమెడీస్ అనే రెండు పుస్తకాలు విడుదల కానున్నాయి. అతి పిన్న వయసులోనే సమాజం పట్ల అంకితభావంతో తన బాధ్యతగా సేవలందించారు. పద్మశాలీ సామాజిక వర్గంలో ఒక సంచలనంగా అతి తక్కువ వయసులోనే అనేక అత్యున్నత పదవులను పొంది, వేలాదిమందితో ఎన్నో మహాసభలు నిర్వహించిన ఘనత సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ పద్మశాలీ యువజన సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, జనగామ జిల్లా పద్మశాలీ యువజన సంఘ అధ్యక్షుడిగా, అఖిల భారత భార్గవ పద్మశాలీ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, సర్వోన్నత భారతీయ సంవిధాన్ కన్వీనర్ గా, జనగామ రచయితల సంఘ ఉపాధ్యక్షుడిగా, నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సమితి ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. కేవలం జనగామ కేంద్రంలోనే పదికి పైగా మహాసభలు నిర్వహించారు. మహనీయుల స్ఫూర్తిగా జయంతి, వర్ధంతి సభలు, సమావేశాలు, వీర బైరన్ పల్లి స్మృతి పితృయజ్ఞాలు, ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు, ప్లేట్లు, బాక్సులు పంపిణీ, మాతాశిశు పోషకాహార పంపిణీ, అవసరార్థులకు ఆర్థిక సహాయాలు, కరోన కష్టకాలంలో నిరుపేదలకు బియ్యం నిత్యావసరాల పంపిణీ, రక్తదాన శిభిరాలు, అవగాహన సదస్సులు, మట్టి వినాయక ప్రతిమల పంపిణీ వంటి అనేక ఆధ్యాత్మిక, ధార్మిక, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవాకార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తూ సందర్భానుసారంగా వాల్ రైటింగ్స్ మరియు గోడపత్రికలు, కరపత్రాలతో ప్రజల్లో చైతన్యం నింపుతున్నారు. యువత, విద్యార్థుల భవిష్యత్తుకు సహకరించేందుకు జూమ్ వేదికగా యూఎస్ఎ, యూకే, కెనడా, సింగపూర్, ఖతార్, అరబ్ వంటి వివిధ ప్రపంచదేశాల ప్రముఖ వక్తలతో కెరీర్ గైడెన్స్, ఆన్లైన్ కాన్ఫరెన్స్ లు నిర్వహిస్తూ ఉన్నత విద్యా, ప్రభుత్వ ఉద్యోగం, స్వయం ఉపాధి కల్పన, కులవృత్తుల పరిరక్షణ, యువత భవిష్యత్తు, విదేశీ విద్యావుద్యోగ అవకాశాలు, మహిళా సాధికారత, ఇతిహాసాల నుండి భావితరాలు తెలుసుకోవలసిన జీవిత సూత్రాలు వంటి అనేక విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. పలు సామాజిక అంశాలపై సెమినార్లు నిర్వహిస్తున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జ్యోతిష్య శాస్త్రం పై కోర్సులు ప్రవేశపెట్టాలి అని కోరగా విశ్వవిద్యాలయం స్పందించి పలు జ్యోతిష్య కోర్సులకు రూపకల్పన చేసినది. తెలంగాణ ప్రభుత్వ అర్చక పరీక్షలు నిర్వహించాలని కోరగా ప్రవేశ పరీక్షల ప్రకటన వెలువడింది. చేనేత బంధు ప్రకటించాలని కోరగా ప్రభుత్వం నేడు చేనేత బంధు పథకాన్ని ప్రవేశపెట్టినది. ఇటువంటి అనేక అంశాలపై స్పందిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక అభ్యర్థనలు సమర్పించగా అందులో కొన్ని రూపుదిద్దుకున్నాయి. వీర బైరాన్ పల్లి, కొడువటూరు గ్రామాలని పర్యాటక క్షేత్రాలుగా ప్రకటించి అభివృద్ధి చేయాలని కోరారు. అవసరాన్ని బట్టి అనేక సామాజిక అంశాలపై తనదైన రీతిలో స్పందిస్తున్నారు. అంతర్జాల సామాజిక మాధ్యమాల్లో ఒక సంచలనంగా వేలాదిమందితో అనేక సమూహాలను నిర్మాణం చేశారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రభావవంతమైన చేనేత సామాజిక వర్గ నేతగా గుర్తింపు పొందారు. చేనేత కార్మికుల కష్టాలను తెలుపుతూ "చేతన" అనే లఘు చిత్రాన్ని నిర్మించి, కరోనా కష్టకాలంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సమాజ దృష్టికి తీసుకువెళ్లారు. యువత, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ అనే అంశాలతో "నవశకం – ఆతరం రైతన్న ప్రస్థానం" లఘుచిత్రాన్ని నిర్మించారు. ఈ రెండు లఘు చిత్రాలు కూడా ప్రజాదరణతో పాటు, చైతన్యవంతమైన సందేశాత్మక చిత్రాలుగా నిలిచాయి. తెలుగు సాంప్రదాయాన్ని పరిరక్షించుకోవాలనే కాంక్షతో గత ఆరు సంవత్సరాలుగా సత్సాంప్రదాయ ఉగాది తెలుగు పంచాంగ కాలెండర్ ప్రచురిస్తున్నారు. మోహనకృష్ణ పుట్టి పెరిగిన నేల జనగామ కావడం. ఇక్కడి ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులపై పరిపూర్ణమైన అవగాహన కలిగివుండటం, బాల్యం నుండి ప్రజాక్షేత్రంలో అనేక రంగాల్లో సేవలందిస్తూ వుండటం కలిసివచ్చే అంశాలు కాగా జనగామ నియోజకవర్గంలో ముప్పై వేలకుపైగా ఉన్నటువంటి పద్మశాలీ ఓటు బ్యాంకుకు నాయకుడిగా నిలిచి, జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా అనేక మహాసభలు నిర్వహించి, పద్మశాలీల ఐఖ్యతను చాటిచెప్పిన వైనం జాతీయ స్థాయిలో ఎనలేని కీర్తిని తెచ్చిపెట్టాయి. పౌరోహితుడిగా, హితుడిగా, ఆధ్యాత్మికవేత్తగా, సాహితీవేత్తగా, సామాజిక కార్యకర్తగా వేలాదిమందికి మార్గనిర్దేశన చేస్తూ, యావత్ సమాజం తనవెంట నడిచేలా ఆదర్శంగా నిలిచి జనగామాలో బలమైన, బలహీన వర్గాల నాయకుడిగా నిలిచారు. 2018 సార్వత్రిక ఎన్నికలలో జనగామ ఎమ్మెల్యే భరిలో నిలిచి, తెలంగాణ యంగెస్ట్ ఎమ్మెల్యే కంటెస్టెంట్ గా గుర్తింపు పొందారు. అంతే కాకుండా పల్లెల నుండి పట్టణం వరకు జనగామ నియోజకవర్గం మొత్తం పర్యటించి ప్రజల అవసరాలను, జనగామ అభివృద్ధికి కావలసిన వనరులను అన్వేషించారు. 2019లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. లక్ష్మణ్ చేతుల మీదుగా పార్టీలో చేరారు. నాటి నుండి నేటి వరకు ప్రజల మనిషిగా నిత్యం సమాజ హితాన్ని కాంక్షిస్తూ మచ్చలేని నిజాయితీ గల నాయకుడిగా, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న మోహనకృష్ణ, రాబోయే కాలంలో పద్మశాలీ, చేనేత వర్గాలు, బలహీన వర్గాల పక్షాన ప్రజా నాయకుడిగా నిలవాలని, జనగామ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించాలని జనగామ ప్రజలు, యువత కాంక్షిస్తున్నారు.

---

### ఇంటింటికి ఆరె

## సంక్షేమ సంఘ క్యాలండర్

**ఎల్కతుర్తి జనవరి 13 (ప్రజామంటలు):** ఆరె కుస్తుల ఐక్యత కోసం ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా కమిటీ రూపొందించిన 2023 క్యాలండర్ జిల్లా లో అన్ని గ్రామాలలోని ఆరె కుల బంధువులకు ఉచితంగా అందించడం జరుగుతుంది. అందులో భాగంగా నేడు ఎల్కతుర్తి మండలం ఆరె పల్లె, చింతలపల్లి, దామెర,



సూరారం గ్రామాల్లో క్యాలండర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హింగే శివాజీ, పేర్వాల లింగమూర్తి, సుకినె సుధాకర్, లోనె దీపక్ జి, తుమ్మనపల్లి రామేశ్వర్ రావు, హింగే భాస్కర్, సిరిసే చందర్ రావు అంబీరు శ్రీనివాస్, ఎల్కతుర్తి మండల గౌరవ అధ్యక్షులు సోలంకి రాజేశ్వర్ రావు అధ్యక్షులు, చింతల పల్లి సర్పంచ్ కుడుతాడి రాజు,ఆరె పల్లె సర్పంచ్ బూర్గుల రామారావు సూరారం గ్రామ అధ్యక్షులు హింగే రవి, ఆరెపల్లే గ్రామ అధ్యక్షులు పిరోజి, చింతలపల్లే గ్రామ అధ్యక్షులు నర్సింగరావు, దామెర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం మర్రి చెన్నారెడ్డి జయంతి

**పేద మహిళలకు దుప్పట్ల పంపిణీ**

**సికింద్రాబాద్ జనవరి 13 (ప్రజామంటలు):** మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి 103 వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం బేగంపేట లోని బీజేపీ కార్యాలయంలో



నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పేద మహిళలకు మాజీ మంత్రి, బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి గా మరి చెన్నారెడ్డి పేద ప్రజలకు ఎన్నో సేవలను అందించారని గుర్తు చేశారు. అలాగే దేశంలోని పలు రాష్ట్రాలకు గవర్నర్ గా మర్రి చెన్నారెడ్డి పనిచేశారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ సెగ్మెంట్ బీజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## కమనీయం 'గోదా రంగనాథుల కళ్యాణం'

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

**ధర్మపురి జనవరి 13 (ప్రజామంటలు):** ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శుక్ర వారం గోదాదేవి రంగనాథ స్వాముల కళ్యాణ వేడుకలు నిర్వహించారు. శేషప్ప కళ్యాణ వేదికపై వేద పండితులు రమేశశ ర్మ వైకుంఠ నాధుని, గోదాదేవిని కొలువుదీర్చి భక్తజన సమక్షంలో కళ్యాణాన్ని సనాతన సాంప్రదాయ పద్ధతిలో జరిపించారు. వేద పండితులు రమేశ్ శర్మ వివిధ అంశాల విశేషాల వ్యాఖ్యానం కార్యక్రమానికి మానంగా నిలిచింది. దేవస్థానం ఎసి,ఇఓ శ్రీనివాస్ మార్గ దర్శకత్వంలో, దేవస్థాన పునరుద్దరణ కమిటీ సభ్యులు, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పర్యవేక్షణలో, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ ఆధ్వర్యంలో, అర్చకులు, వేద పండితులు ముత్యాల శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసచార్య, నేరెళ్ళ శ్రీనివాసా చార్య, వివిధ ఆలయాల అర్చకులు కళ్యాణ వేడుకలను నయనానంద కరంగా నిర్వహించారు. శేషప్ప కళా వేదిక పై వైకుంఠ నాథుని, గోదాదేవిని కొలువుదీర్చి భక్తజన మార్గదర్శకత్వంలో, కల్యాణాన్ని సనాతన సాంప్రదాయ పద్ధతిలో, వేద విదులచే జరిపించారు. వేదమంత్రోచ్ఛారణలు, మంగళ వాద్యములతో కల్యాణ కార్యక్రమాన్ని ప్రారంభించి, సంప్రదాయ రీతిలో ముందుగా స్వామివారి నిత్యకళ్యాణ మహోత్సవం, స్వస్తి పుణ్యాహవాచనం శ్రీపురుషసూక్తం, లక్ష్మీ సూక్తం తో అభిషేకం, యజ్ఞోపవీత ధారణ, రక్షాబంధనం, మహా సంకల్పం, భాసిక ధారణం, గోత్రనామ ప్రవరలు, కన్యాదానం, మంగళాష్టకములు, గూడ రధారణ, హారతి, మంత్రపుష్పం, కల్యాణ వేడుకలను నయనానంద కరంగా




నిర్వహించారు. భక్త జనం తనివి తీరా కాంచి తరించారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ ముత్యాల శర్మ, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు, రెనవేషన్ కమిటి సభ్యులు అక్కనపల్లి సురేందర్, ఇనగంటి రమ వెంకటేశ్వరరావు, గందె పద్మ శ్రీనివాస్, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ముగ్గులు పోటీలు

**బహుమతులు అందుకున్న ప్రసన్న, అంజలి, శోభ**

**చిగురుమామిడి జనవరి 13 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో శుక్రవారం సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరు కూడా ముగ్గులు చాలా అద్భుతంగా వేయడంతో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సైతం బహుమతులు అందజేయడం జరిగింది. ఆరు కన్సోలేషన్ బహుమతులుగా ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగింది. అలాగే ప్రథమ బహుమతి బుర్ర ప్రసన్న, ద్వితీయ బహుమతి గౌరవేణి అంజలి, తృతీయ బహుమతి బుర్ర శోభ లకు బహుమతులను సామాజిక సేవకురాలు కర్ణ కంటి మంజులారెడ్డి, గ్రామ సర్పంచ్ అందె స్వరూప తో కలిసి అందజేయడం జరిగింది. గ్రామంలో సంక్రాంతి సంబరాలను ముందస్తుగా ముగ్గుల పోటీ ద్వారా నిర్వహించిన మంజులారెడ్డిని మహిళలు మరియు ఫ్రెండ్ యూత్ యువకులు, శాలువాతో ఘనంగా సన్మానించారు గ్రామంలో త్వరలోనే మెడికల్ క్యాంపు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి మందులు సైతం ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజులక్క యువసేన మండల అధ్యక్షుడు మంద శ్రీనివాస్ గాగిరెడ్డిపల్లె ఉపసర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్





గాదే రఘునాథ్ రెడ్డి, డాక్టర్ రాజేందర్, సీఏలు రమాదేవి, శోభ, అంగన్వాడి టీచర్ కుట్ల విజయ, గ్రామపంచాయతీ సిబ్బంది బుర్రికి లక్ష్మణ్, మహిళా సంఘ ప్రతినిధులు, గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

---

## షిరీన్ స్కూల్‌లో

## చిన్నారులకు ముగ్గుల పోటీలు

**సికింద్రాబాద్, జనవరి 13 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ కృష్ణానగర్ లోని షిరిన్ స్కూల్ లో శుక్రవారం సంక్రాంతి వేడుకలను కన్నుల పండువగా




నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయ దుస్తులను ధరించిన చిన్నారి స్టూడెంట్స్ ముగ్గుల పోటీల్లో పాల్గొని, అందమైన రంగవల్లికలను వేశారు. విజేతలకు బహుమతులను అందచేశారు. స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ..పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయలకు ప్రతీకలను అయినటువంటి పండుగల విశిష్టతను తెలియచేసేందుకు ప్రతి పండుగను తమ స్కూల్ లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్టూడెంట్స్ ప్యారెంట్స్, స్కూల్ బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఫోటోగ్రఫీలో

## 'అంకానీ రాజు' కు అవార్డు

**మహాదేవపూర్ జనవరి 13 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి మహాదేవపూర్ గ్రామవాసి ఫోటోగ్రాఫర్ అంకానీ రాజు కు ఫోటోగ్రఫీ కళలో జాతీయస్థాయి అవార్డు దక్కింది. జనవరి 7 నుండి మూడు రోజుల పాటు



నిర్వహించిన వర్క్ షాప్ లో ఐదో స్థానం దక్కించుకుని నిర్వాహకులు ఉస్సేన్ ఖాన్ చేతుల మీదుగా ఉత్తమ చిత్రం అవార్డు పొందారు. ఒరిస్సా మల్కాన్ గిరి జిల్లా గోవింద్ పల్లి తాలూకాలోని బోండా గిరిజనుల జీవనశైలి పై మనో క్రోమ్ విభాగంలో ఈ అవార్డు దక్కడం విశేషం. నిష్ణాతులైన ఫోటోగ్రాఫర్లతో బోండా గిరిజనులతో, ప్రకృతి సోయగాలు, ఎత్తైన కొండల్లోని దట్టమైన అరణ్యాల మధ్యలో కలిసి పనిచేయడం సంతోషాన్ని, సంతృప్తిని ఇచ్చిందని అంకానీ రాజు అన్నారు.

## హనీ కిడ్స్ ప్రీ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు

**అంబరాన్ని అంటిన సంబరాలు**

**బోయినపల్లి జనవరి 13 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ లోని న్యూ బోయినపల్లి సిటీ కాలనీ లో ఉన్న రోషిణి విద్యాసంస్థల హనీ కిడ్స్ ప్రీ స్కూల్ లో అంబరాన్ని అంటిన సంబరాలు. చాలా శోభాయమానంగా పండగ వాతావరణాన్ని ప్రీ స్కూల్ లో నెలకొల్పారు యాజమాన్యం. కార్యక్రమంలో భాగంగా ప్రతి




పండగలో సంస్కృతితో పాటు శాస్త్రీయత దాగి ఉన్నదని ప్రీ స్కూల్ హెడ్ రాగిణి రెడ్డి అన్నారు. ఈ పండగల ద్వారా పిల్లలలో బాల్య దశలోనే ఎంతో మానసిక పరిణితి ఉంటుంది అని అన్నారు. సంక్రాంతి పండగ ప్రకృతి పండగ అని సాంస్కృతిక అంశాలు మానసిక వికాసానికి శారీరక ఆరోగ్యానికి, ఏకాగ్రతకీ ఎంతగానో దోహదపడుతాయని ప్రీ స్కూల్ డైరెక్టర్ కాట్రగడ్డ వరుణ్ చౌదరి అన్నారు. ఆ సందర్భంగా ప్రీ స్కూల్ విద్యార్థినివిద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అలాగే ఉపాధ్యాయులకు, సిబ్బందికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రీ స్కూల్ హెడ్ రాగిణి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు ఉల్లాసంగా పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా గోదా రంగనాథ స్వామి కళ్యాణం

**"జై శ్రీమన్నారయణ" నామ స్మరణతో మార్మోగిన ఆలయం**

**హుజూరాబాద్ జనవరి 13 (ప్రజామంటలు):** ధనుర్మాస 29 వ రోజు పర్వదినాన హుజురాబాద్ పట్టణంలోని సీతా రామ చంద్ర స్వామి దేవాలయ ఆవరణలో శుక్రవారం శ్రీ గోదా రంగనాథస్వామి కళ్యాణం వేదపండితుల





మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణం పురస్కరించుకుని దేవాలయంలోని గోదా రంగనాథస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కల్యాణం జరిగే ప్రాంగణంలోకి తీసుకొని వచ్చారు అనంతరం శాస్త్రోక్తంగా వేద పండితులు శ్రీ శ్రీ శ్రీ మాధవా ఆచార్యులు, నికిల్ ఆచార్యులు, శ్రీధరాచార్యులు, కాందల రామా చార్యులు, సందీప్, సంహిత్ ఆచార్యులు గోదా కళ్యాణం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు ఈ సందర్భంగా దివిటీ జ్యోతి జవహర్ వెంకట నరసయ్య, యతిపతి శ్రీదేవి అరుణ్ కుమార్ దంపతులు గోద రంగనాయక స్వామి వారాలకు పట్టు వస్త్రాలు క్యాస చక్రధర్ దంపతులు మరియు అలయకమిటి ముత్యాల తలంబ్రాలను అందజేశారు గోదా రంగనాథస్వామి కళ్యాణ విశేషాలను వేద పండితులు ఆసక్తికరంగా భక్తులకు వివరించారు గోదా కళ్యాణం అనంతరం భక్తులు పూలమాలలతో వాన మాయురం నృత్యాలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధనుర్మాస నిర్వహణకు విరాళాలు అందించిన భక్తులను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు.

## కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**హుజూరాబాద్ జనవరి 13 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశాల మేరకు హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆఫీస్ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కంటి



వెలుగుకి సంబంధించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ ఆకస్మికంగా హుజురాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని కేంద్రాలను సందర్శించారు. 28వ డివిజన్ పరిధిలోని కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించి తగిన సూచనలను చేశారు. ఇట్టి కార్యక్రమాన్ని హుజురాబాద్ పట్టణంలోని అన్ని వార్డులలో నిర్వహించి 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ దృష్టిలోపాలున్న వారందరికీ కంటి అద్దాలను అందజేయవలసిందిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ గందె రాధిక, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ శ్యామ్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, వెంకటేశ్వర్లు సదానందం, సత్తయ్య, ఆశా కార్యకర్తలు అరుణ, ఏసు మని తదితరులు పాల్గొన్నారు.




జనగామ స్టేషన్ ఘనపూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరాల డైరీ అందచేసిన శాగ ధనప్రకాష్ సుజనా ఫౌండేషన్ ఫౌండర్ శాగ దేవరాజు.

## అధికారంలోకి వస్తాం.. అభివృద్ధి చేస్తాం..!

**కొత్త కొండ వీర భద్ర స్వామీ ఆలయాన్ని పర్యాటక కేంద్రం గా తీర్చిదిద్దాలి..**

**వీరభద్రుడు కి కోర మీసాలు, గుమ్మడి కాయతో మొక్కులు చెల్లించుకున్నా..**

**బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి**

**హుస్నాబాద్ జనవరి 13 (ప్రజామంటలు):** గత తొమ్మిది సంవత్సరాల గా అధికారం లో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం హిందూ దేవాలయాలు అభివృధి చేయడం లో నిర్లక్ష్యం వహిస్తుంది.





పాలకులు అభివృద్ధి చేయకున్నా అధికారం లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే. అభివృద్ధి చేసి చూపిస్తాం అని హుస్నాబాద్ నియోజకవర్గం బీజేపీ నాయకులు మాజీ రాష్ట్ర హౌజ్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండలం కొత్త కొండ గ్రామం శ్రీ వీర భద్ర స్వామీ దేవస్థానం లో ప్రత్యేక పూజలు చేసి స్వామీ వారికి కొర మీసాలు, గుమ్మడి కాయలు తో మొక్కులు చెల్లించుకున్నారు. సందర్భంగా ఆలయ వేద పండితులు, కార్యనిర్వహణ అధికారి కిషన్, ఆలయ చైర్మన్ మాడిశెట్టి కుమార్ స్వామి సన్మానించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ.... కెసిఆర్ రాష్ట్రంలో ఒక్క యాదద్రి దేవాలయాన్ని అభివృద్ధి చేసి మిగతా ఆలయాల అభివృద్ధి విషయంలో మాటలకు పరిమితం అయ్యారు. వారి మాటలకు ఉదాహరణ వేములవాడ, కొండగట్టు ఆలయాలు వందల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లుగా చెప్పి అభివృద్ధి చేయడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారు. నిన్నటి రోజున కెసిఆర్ బీజేపీ పార్టీ మతతత్వ పార్టీ అని మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం.. అలాగే కోరిన కోరికలు తీర్చే కొత్తకొండ శ్రీ వీర భద్ర స్వామీ ఆలయానికి కూడా సుమారు 8 కోట్ల రూపాయిలు కేటాయిస్తున్న అని అన్నారు కానీ పనులు ప్రారబించలేదు. ప్రాంతాన్ని పర్యాటక కేంద్రం గా అభివృద్ధి చేస్తా అని చెప్పి మరిచారు. ఇక నైనా స్థానిక ఎమ్మెల్యే సతీష్ బాబు బాధ్యత వహిస్తూ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రం చెయ్యని యెడల రానున్న ఎన్నికల్లో వీరభద్రుడు ఆశీర్వాదం ప్రజా బలంతో అధికారం లోకి వస్తాం అభివృద్ధి చేస్తాం అని బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు వారి తో పాటు నియోజకవర్గ కో.కన్వీనర్ జనగామ వేణుగోపాల్ రావు, భీమదేవరపల్లి మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీ రాజ్, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ స్వామీ గౌడ్, జిల్లా బీసీ సెల ఉపాధ్యక్షుడు ఉసకోయల కిషన్,ప్రధాన కార్యదర్శి గోదల సంపత్, బీసీ సెల్ మండల అధ్యక్షులు పిల్లి రవీందర్, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్, అక్కన్నపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరా చారి, నాయకులు కోమటి సత్యనారాయణ, వంగర మల్లేశం, అక్కు శ్రీనివాస్ ఉప్పుల కుమార్ స్వామీ, గుగులోతు రాజు నాయక్, తదితరుల పాలుగోన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి కాకెర్ల దత్తాత్రేయ శర్మ

**పుష్య బహుళ సప్తమి శర్మ వర్థంతి**

**ధర్మపురి జనవరి 13 (ప్రజామంటలు):** కాకెర్ల దత్తాత్రేయ శర్మ, హంపీ పీఠ ఆస్థాన పౌరాణికుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి. బాల్యం నుండే సంస్కృత, తెలుగు భాషాధ్యయనం చేసి, ప్రభుత్వ పాఠశాలలలో భాషా పండితునిగా పలుచోట్ల వృత్తి నిర్వహణ చేసి విశ్రాంతులైనారు. ఐదు దశాబ్దాలుగా పలుచోట్ల నారదుడు, యయాతి, అంగదుడు, ఆంజనేయుడు, నక్షత్రకుడు, గయుడు, కౌశికుడు, శ్రీహరి, భవానీ శంకరుడు, స్థానాపతి, జక్కన్న, ధృతరాష్ట్రుడు, బాలనాగమ్మ మాంత్రికునిగా



చారిత్రక, జానపద, పౌరాణిక రంగస్థల నటునిగా, దర్శకత్వ, సంగీత దర్శక బాధ్యతలు నిర్వహించి, పలు సన్మానాలు పొందారు. సుప్రసిద్ధ జ్యోతిష్కులుగా, వేదవిదులుగా రాష్ట్ర ప్రభుత్వ సన్మానం పొందారు. హంపీ పీఠాధిపతిచే సత్కారమంది, పీఠ ఆస్థాన పౌరాణికునిగా కొనసాగారు. క్యాసియో, హార్మోనియం పిల్లనగ్రోవి వాయించడంలో అందెవేసిన చేయిగా ప్రసిద్ధులు. నాడీ జ్యోతిషం, , వైద్య సేవలు గావించారు. పలు విగ్రహ ప్రతిష్ఠలు చేయించడంలో శాస్త్రీయ సంగీత విద్వాంసునిగా, తంజావూర్ భవానీ ఉపాసకునిగా సేవలందించారు. ఏటా ధర్మపురి దేవస్థానంలో నిర్వహించే త్యాగరాజ ఆరాధనోత్సవాలలో త్యాగరాజు వేషధారియై, ఉంఛవృత్తిని లాంఛనంగా నిర్వహిస్తూ, పలు ప్రదేశాలలో హరికథకులుగా లబ్ధప్రతిష్ఠులైనారు. ఇటీవల



నిర్వహించిన ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ నాట్యమండలి అశీతి (80 ఏళ్లు) ఉత్సవాలలో సభాధ్య క్షులుగా, ప్రయోక్తగా వ్యవహరించి, కార్యక్రమాలను నడిపించారు. తన ఇరు వురు కుమారులు, కూతురుకు తర్ఫీదు ఇచ్చి, పలు నాటకాలలో రాణింప చేశారు. నవంబర్ 30న చివరిసారిగా గుండి రాజర్షి స్మారకంగా సన్మానం పొంది, పురాణ ప్రవచనం చేశారు. 2018 జనవరి 8, పుష్య బహుళ సప్తమి నాడు ఈ లోకాన్ని వదిలి వెళ్ళారు.

## ఎస్సీ వర్గీకరణ నిర్లక్ష్యానికి చెల్లించుకోక తప్పదు భారీ మూల్యం

**బీజేపీపై ఇక ప్రత్యక్ష పోరాటమే**

**ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ**

**సికింద్రాబాద్ జనవరి 13 (ప్రజామంటలు):** ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే అంశంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ఇప్పటి నుంచి తమ ప్రత్యక్ష పోరాటం ఉండబోతుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ పేర్కొన్నారు. శుక్రవారం పార్శీగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... గత 9 ఏండ్లుగా తమను బీజేపీ నమ్మించి మోసం చేసిందన్నారు. పార్లమెంట్ లో తమకు నచ్చిన బిల్లులను కేవలం 24 గంటల్లో ఉభయసభల్లో ఆమోదింపచేసుకొని, 72 గంటల్లో రాష్ట్రపతి ఆమోదం తీసుకొని చట్టాలను చేస్తున్న కేంద్రంలోని బీజేపీ సర్కార్ కు తమ 30 ఏండ్ల ఆకాంక్ష కనిపించడం లేదన్నారు. ప్రధాని మోడీ సైతం ఎస్సీ వర్గీకరణ మద్దతుగా హామిలిచ్చారని గుర్తు చేశారు. రేపటి నుంచి జిల్లా బీజేపీ అధ్యక్షులతో పాటు రాష్ట్ర స్థాయి నాయకులను కలిసి వర్గీకరణ గురించి వినతిపత్రాలను అందిస్తామని, ఆ తర్వాత ఫిబ్రవరి 10 న హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారిని 12 గంటల పాటు దిగ్బంధనం చేస్తామన్నారు. ఫిబ్రవరి 1 నుంచి 9 రోజుల పాటు కోదాడ కృష్ణాజిల్లా సరిహద్దు వరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాదయాత్రలను నిర్వహిస్తామని ప్రకటించారు. ఆ తర్వాత బీజేపీ నాయకుల ఇండ్ల ముట్టడి కార్యక్రమం ఉంటుందన్నారు.

**అనాధలకు న్యాయం చేయండి:**

సరిగ్గా ఏడున్నర ఏండ్ల కిందట హామి ఇచ్చిన ప్రకారం ఇప్పటికైన ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు రెసిడెన్సియల్ స్కూల్స్, కాలేజీలు ఏర్పాటు చేయాలని మందకృష్ణమాదిగ డిమాండ్ చేశారు. అనాధల సంక్షేమం కోసం



ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం నివేదికలను అమలు చేయాలని కోరారు. సీఎం హామి ఇచ్చి 23జనవరి 2023 నాటికి సరిగ్గా ఏండు ఏండ్ల ఏడు నెలలు పూర్తి కావస్తున్నందున ఆరోజున అన్ని పార్టీలు, ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేశ్, అనాధ వెంకటయ్య, తిప్పారపు లక్ష్మన్, డప్పు మల్లికార్జున్, వీఎస్.రాజు, సోమశేఖర్, సామ్యల్, బిక్షపతి, నర్సింగ్ రావు, సీతారామ్ పాల్గొన్నారు.

## 40 కేజీల బెల్లం, 2 కేజీల పట్టిక పట్టివేత

**తరిగొప్పుల జనవరి 13 (ప్రజామంటలు):** మండలంలో ఎస్.ఐ. డి. నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో అంకుషాపురం గ్రామంలో పెట్రోలింగ్ చేస్తూండగా దేశ తండా క్రాస్ రోడ్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తూండగా అనుమానాస్పదంగా వస్తున్న బైకును ఆపి తనిఖీ చేయగా ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారీకి కావలసిన 40 కేజీల బెల్లం మరియు 2 కేజీల పట్టిక దొరికింది. పట్టుబడిన వారి పేరు లౌద్య భాస్కర్, దేశ తండా అని తెలిపారు. ఇట్టి బెల్లం, పట్టికను బుక్క శ్రీనివాస్ కొండాపురం గ్రామంకు చెందిన అతని దగ్గర కొనుగోలు చేసినాను అని తెలిపారు. కొనుగోలు చేసిన వారి పే మరియు అమ్మిన వారిపై పంచనామా చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగింది.



## ఇన్స్పైర్ ఆండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ వారితో విద్యార్థి అవగాహన కార్యక్రమం

**జిల్లా గ్రంధాలయ చైర్మెన్ డా. చంద్రశేఖర్ గౌడ్**

**జగిత్యాల జనవరి 13 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ డా. గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ అధ్యక్షతన ఇన్స్పైర్ ఆండ్ ఇగ్నైట్ సంస్థ సోషల్ యాక్టివిస్ట్ అయిన రంజిత్ ఆధ్వర్యంలో స్టూడెంట్స్ కు అవగాహన కల్పించడం జరిగింది.



కార్యక్రమంలో ఛైర్మన్ మాట్లాడుతూ.... తల్లిదండ్రులను ఎట్లా సంతోష పెట్టడం, మనం ఎట్లా సంతోష పడటం, మన గోల్ ఏంది, ఏ రకంగా ఉద్యోగం సాధించుకోగలం అనే విషయం ఈరోజు వీరందరికీ మనసులో తట్టిందని నేనైతే గట్టిగా నమ్ముతున్నాను. వీళ్ళలో గ్రూప్ 3,4 ఎగ్జామ్ రాస్తున్నవారికి కచ్చితంగా యూస్ అవుతుందని నేను నమ్ముతున్నాను. మరి మా గ్రంధాలయానికి వచ్చి మీ యొక్క విలువైన టైం కేటాయించి మా స్టూడెంట్స్ కు అవగాహన కల్పించి,వారికి మంచి మంచి వ్యాఖ్యలు తెలిపినందుకు వ్యక్తిత్వ వికాసపు ట్రైనర్ రంజిత్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ వారిని శాలువాతో సన్మానించిన గ్రంధాలయ చైర్మెన్. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది శకుంతల,అనిల్,రాజు, ఇన్స్పైర్ ఆండ్ ఇగ్నైట్ డైరెక్టర్ దాసరి రంజిత్ మరియు టీ మెంబర్స్, స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ మున్సిపల్‌లో "కంటి వెలుగు" పై అవగాహన


**జనగామ జనవరి 13 (ప్రజామంటలు):** జనగామ పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో "కంటి వెలుగు" కార్యక్రమంపై అవగాహన సమావేశం




చైర్ పర్సన్ శ్రీమతి పోకల జమున అధ్యక్షతన నిర్వహించగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... తెలంగాణ లోని అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలు ఎక్కడ నివసిస్తున్న ఏమి చేస్తున్నా ఏ కంటి సమస్య ఉన్న నివారణ మార్గాలను అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం ఖర్చు లేకుండా అందుబాటులోకి తేవడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కమిషనర్ జె. రజిత, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బి.టెక్. విద్యార్థిని 'పాటి లక్ష్మి త్రిజాని' కి శ్రీ గుజ్జుల శరత్ చంద్ర మెమోరియల్ గోల్డ్ మెడల్

**హన్మకొండ జనవరి 13 (ప్రజామంటలు):** కాకతీయ విశ్వవిద్యాలయ బి. టెక్. (కంప్యూటర్ సైన్సు) విద్యార్థిని కనికపాటి లక్ష్మి త్రిజాని కి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ "శ్రీ గుజ్జుల



శరత్ చంద్ర మెమోరియల్ గోల్డ్ మెడల్" ను ఆమె తల్లి తండ్రులు కనికపాటి నాగేశ్వరి, విజయ భాస్కర్ రావు లకు అందచేసారు. 22 వ స్నాతకోత్సవంలో కొన్ని అనివార్య కారణాలవల్ల అందుకోనందున ఈ గోల్డ్ మెడల్ ను నేడు వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో రిజిస్ట్రార్ ఆచార్య టి. శ్రీనివాస రావు, పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి, డీన్ ఇంజనీరింగ్ ఆచార్య టి. శ్రీనివాసులు ఉన్నారు.

## గ్రామీణ తపాల జీవిత భీమా అవగాహన సదస్సు

**ఇబ్రహీంపట్నం జనవరి 13 (ప్రజామంటలు):** మండలంలోని వర్షకొండ గ్రామంలో గ్రామీణ తపాల బీమా పిఎల్ఐ సుకన్య సమృద్ధి, ఆర్.డి.ఎస్.బి. ల గురించి పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ అవగాహన



కల్పించడం జరిగింది. గ్రామీణ తపాల భీమలో తక్కువ ప్రీమియం చెల్లిస్తూ ఎక్కువ బోనస్ తీసుకోవచ్చని పోస్టల్ శాఖ అధికారి దోమకొండ ప్రవీణ్ వివరించినారు, ఇట్టి అవగాహన సదస్సులో. గ్రామీణ తపాల జీవిత బీమా తో పాటు పి ఎల్ ఐ కూడా చేయవచ్చని ఇట్టి పి ఎల్ ఐ లో ఎంప్లాయిస్ నాన్ ఎంప్లాయిస్ చేసుకోవచ్చని తెలిపారు. 50 వేల ప్రీమియం తో 60 లక్షల బీమా చేయించమని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండలం బ్రాంచ్ అధికారులు, గ్రామీణ పోస్టుమాస్టర్లు పాల్గొన్నారు.


## ఇంజనీరింగ్ ఎంవోయూల్లో
# ప్రొఫెసర్ టి. శ్రీనివాసులు సేవలు మరువ లేనివి

**హన్మకొండ జనవరి 13 (ప్రజామంటలు):** ప్రొఫెసర్ టి. శ్రీనివాసులు సేవలు మరువలేనివి అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ



రమేష్ అన్నారు. డీన్ ఇంజనీరింగ్ గా వివిధ కమిటీలలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసారు. అదే విధంగా ఈ మధ్య కాలంలో విశ్వవిద్యాలయ వివిధ జాతీయ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవటంలో కుడా ముఖ్య భూమిక వహించారు అని కొనియాడారు. తదనంతరం ప్రొఫెసర్ టి. శ్రీనివాసులు ను మెమెంటో ఇచ్చి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి. శ్రీనివాస రావు కూడా పాల్గొన్నారు.





Phone : 040-24603718
040-24602484
Fax : 040-24602383
Cell : 7731930131

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
GANDHI BHAVAN, HYDERABAD - 500001.
Non Resident Indians(NRI) Cell
Ambassador Dr. B.M. Vinod Kumar, I.F.S. (Retd)
M.B.B.S., M.S. (Gen. Surgery), P.G. Diploma (International Relations)
Chairman

Date: 12.01.2023

It has been decided to appoint Dr. Shaik Chand Pasha as convener in the NRI Cell of the Telangana Pradesh Congress Committee with immediate effect.

Ambassador
Dr. B.M.Vinod Kumar
Chairman, NRI Cell
and

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చొరవతో ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్ పదవిని చేపట్టిన గల్ఫ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ షేక్ చాంద్ పాషా. హైదరాబాదు గాంధీభవన్ లో తెలంగాణ ప్రదేశ్ కమిటీ చైర్మన్, మాజీ ఇండియన్ అంబాజిడర్ డాక్టర్ బి.ఎం. వినోద్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రం స్వీకరణ. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ప్రచార కమిటీ చేర్మన్ మధుయాక్షి గౌడ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన చాంద్ పాషా.**

# శివుని శిరస్సులో గంగమ్మ తల్లి స్ఫూర్తితో వాటర్ బాటిల్స్ పంపిణి

### ట్రస్ట్ చైర్మన్ కందుకూరి జగదీశ్వర్

**భీమదేవరపల్లి జనవరి 13 (ప్రజామంటలు):** శివుని శిరస్సులో గంగమ్మ తల్లి స్ఫూర్తితో వాటర్ బాటిల్స్ పంపిణి చేస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కందుకూరి జగదీశ్వర్ అన్నారు. కొత్తకొండ వీరభద్ర దేవస్థానం సందర్శించే భక్తులకు వాటర్ బాటిల్ పంపిణీ జరిగింది. శుక్రవారం ఆచార్య జయ శంకర్ సేవా సమితి ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ కందుకూరి జగదీశ్వర్ వాటర్ బాటిల్ పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ.... శివుని శిరస్సులో గంగమ్మ తల్లి ఉంటుందని వీరభద్ర స్వామి



దేవాలయం శివాలయం కావున ఆ గంగమ్మ తల్లి స్ఫూర్తితో భక్తులకు త్రాగునీటి సౌకర్యం తన శక్తి కొద్దీ కల్పిస్తానని అన్నారు. వీరభద్ర బ్రహ్మోత్సవాల కు సందర్శించే రెండు నుంచి మూడు లక్షల భక్తులకు వాటర్ బాటిల్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు లక్కుంట్ల శ్రీనివాస్, నాగిరెడ్డి, విజయపాల్ రెడ్డి, రాయకుంట్ల, చందుట అనిల్, గొల్లపల్లి వీరాచారి, మాచవరపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్తేరు వీరయ్యలో ఊరమాస్ రోల్

### చిరు అభిమానులకు పండగేపండగ

ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న మెగాస్టార్ మెగా మూవీ వాల్తేరు వీరయ్య ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతి కానుకగా తెలుగు రెండు రాష్ట్రాల్లోనే కాదు విదేశాల్లోనూవాల్తేరు వీరయ్య సందడి కనిపిస్తుంది. ఇక వాల్తేరు వీరయ్య ఫస్ట్ టాక్ బయటకు వచ్చింది. కథ కాస్త రొటీన్ గా అనిపించినా మెగా ఫ్యాన్స్ చిరంజీవిని ఎలా చూడాలని అనుకుంటున్నారో అలా చూపించారు డైరెక్టర్ బాబీ. వింటేజ్ చిరంజీవిని ఈ సినిమాలో చూపించి మెగా ఫ్యాన్స్ కు పూనకాలు వచ్చేలా చేశాడు బాబీ. చిరు అభిమానిగా బాబీ మెగాస్టార్ ని ఫ్యాన్స్ ఎలా చూడాలని అనుకుంటున్నారో అదే పంథాలో అటు క్లాస్ ఇటు మాస్ అందరి ఆడియన్స్ కు కనెక్ట్ అయ్యేలా సినిమా తీశారు. చిరులోని ఆ చిలిపితనం.. కామెడీ టైమింగ్.. మాస్ యాటిట్యూడ్ డ్యాన్స్ లో తన గ్రేస్ ఇవన్నీ వింటేజ్ చిరుని దించేశారు. మెగా ఫ్యాన్స్ అందరికి మెగా ట్రీట్ అందించేలా వాల్తేరు వీరయ్య ఉందని చెప్పొచ్చు. వాల్తేరు వీరయ్య సినిమా మొదటి నుంచి అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తన గ్యాంగ్ తో చిరు చేసే హంగామా అంతా ఇంతా కాదు. సినిమాలో ఒకప్పటి చిరును చూసి మెగా ఫ్యాన్స్ అంతా ఖుషి అవుతున్నారు. చిరు సరసన శృతి హాసన్ కూడా మెప్పించింది. వాల్తేరు వీరయ్యగా చిరు చాలాకాలం తర్వాత ఒక పక్కా మాస్ మసాలా సినిమా అందించారు. ఈ సంక్రాంతికి ఇది మెగా ఫ్యాన్స్ కి మాస్ ఫీస్ట్ అందించడంలో సక్సెస్ అవుతుందని చెప్పొచ్చు. దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ కూడా సినిమాకు ప్లస్ అయ్యింది. మెగా మాస్ ఎలివేషన్ సీన్స్‌లో దేవి



అదరగొట్టాడు. సినిమాలో చిరు రవితేజ సీన్స్ చాలా బాగున్నాయి. మెగా మాస్ ఎంటర్‌టైర్ గా వచ్చిన వాల్తేరు వీరయ్య మరోసారి బాక్సాఫీస్ దగ్గర మెగాస్టార్ చిరంజీవి సత్తాని చాటుతుందని అభిమానుల టాక్. చిరు రీ ఎంట్రీ తర్వాత పూర్తి స్థాయిలో మాస్ మూవీగా వచ్చింది వాల్తేరు వీరయ్య.

# ఫ్యామిలీ సెంటిమెంట్ కథతో వారసుడు

### నేడు తెలుగు తెరపై విడుదల



మేకింగ్ టేకింగ్ విషయంలో కొత్త పుంతలు తొక్కుతున్న వేళ ఇంకా పాతచింతకాయ పచ్చడి కథలతో కొందరు సినిమాలు తీసి ధమాల్ మంటున్నారు. కొంతమంది మాత్రం ఇప్పటికీ రొటీన్ పులిహోరా కథలనే నమ్ముకుంటూ స్టార్ హీరోలతో సినిమాలు చేస్తున్నారు. ఇప్పుడు ఇదే తరహా రొటీన్ స్టోరీతో ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కిన మూవీ 'వారీసు' తెలుగులో వారసుడుగా శనివారం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ నటించిన ఈ మూవీ తమిళంలో జనవరి 11న విడుదలైంది. రష్మిక మందన్న హీరోయిన్ గా నటించిన ఈ మూవీతో స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు కోలీవుడ్ లోకి అడుగు పెట్టారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీకి తమిళంలో మిక్స్ టాక్ వినిపిస్తోంది. విజయ్ సినిమా అంటే భారీ హంగామా చేసే అభిమానులు కూడా ఈ మూవీపై పెదవి విరుస్తున్నారట. తమిళంలోనే ఇలాంటి టాక్ మొదలైతే తెలుగులో ఈ మూవీ పరిస్థితి ఏంటన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తెలుగులో ఈ మూవీని 'వారసుడు'గా రిలీజ్ చేస్తున్నారు. ముందు జనవరి 112నే రిలీజ్ చేయాలనుకున్నా జనవరి 14 కు మార్చేశారు. తమిళంలో జనవరి 11న ఈ మూవీని విడుదల చేశారు. 'వారసుడు' కొత్త కథ కూడా కాదు. ఇప్పటికే ఈ తరహా పులిహోర కథలు చాలా వచ్చాయి. ఉమ్మడి కుటుంబం.. ముగ్గురు కొడుకులు.. తండ్రితో గొడవ పడిన చిన్న కొడుకు. ఏడేళ్లు దూరంగా వుండటం.. తను దూరమయ్యాక కలహాలతో ఫ్యామిలీ ముక్కలవుతుంది. అలా ముక్కలైన ఫ్యామిలీని కలపడానికి మళ్లీ ఇంటికి తిరిగి వచ్చే చిన్న కొడుకు కుటుంబం కోసం ఏం చేశాడు? ..తన ఫ్యామిలీని ఒక్కటి చేసే క్రమంలో ఎలాంటి సవాళ్లని ఎదుర్కొన్నాడు అనే కథతో ఈ మూవీని తెరకెక్కించారు. ఇలాంటి కథలు తెలుగులో ఇంత వరకు కోకొల్లలుగా వచ్చాయి. మళ్లీ అలాంటి కథనే తెలుగు ప్రేక్షకులపై రుద్దితే చూస్తారా? అన్నది టాక్.. ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ 'సినిమా మొదలుపెట్టినప్పట్నుంచీ కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. అనుకున్నట్టే తమిళంలో ట్రెమండెస్ రెస్పాన్స్ రావడం గర్వంగా ఉంది. సక్సెస్ అంటే డబ్బే కాదు, అదొక ఎమోషన్. ఇప్పుడు దాన్నే మేమంతా ఫీల్ అవుతున్నాం. ఇక్కడ 'వారసుడు' కూడా అదే రేంజ్‌లో హిట్ అవుతుందనే నమ్మకం ఉంది' అన్నారు. వంశీ పైడిపల్లి మాట్లాడుతూ 'కుటుంబ విలువలు తెలియజేసే సినిమా ఇది. ఈ కథను విజయ్‌తో చేస్తున్నామని దిల్ రాజు గారు చెప్పగానే టెన్షన్ మొదలైంది. కానీ సినిమా విడుదలై థియేటర్‌లో ప్రేక్షకులు క్లాప్స్ కొడుతుంటే మంచి సినిమా తీశామనే ఫీలింగ్ కలిగింది. సినిమాని గెలవడానికి చూడకండి. ప్రేమించడానికి చూడండి' అని చెప్పాడు. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కి తమిళంలో సక్సెస్ రావడం ఆనందంగా ఉందన్నారు శరత్‌కుమార్. 'నా కెరీర్ సెకెండ్ ఇన్నింగ్స్‌ను దిల్ రాజు గారికి డెడికేట్ చేసేశాను. ఆయన బ్యానర్‌లో ఇప్పుడు మరో సూపర్ హిట్ అందుకున్నాను. వంశీ పైడిపల్లి కథల్లో పార్ట్ అవడం హ్యాపీ' అన్నారు జయసుధ.

## సంక్రాంతి రేసులో
# కళ్యాణం కమనీయం

సంక్రాంతి రేసు రసవత్తరంగా వుంటుందని అంతా భావించారు. ఈ రేసులో మూడు తెలుగు సినిమాలు రెండు తమిళ డబ్బింగ్ సినిమాలు పోటీకి సై అన్నాయి. ఇందులో ఇద్దరు అగ్ర కథానాయకులు నటించిన సినిమాలు కాగా.. మరో రెండు తమిళ క్రేజీ స్టార్స్ నటించిన సినిమాలు కావడంతో సంక్రాంతి సినిమాలపై ప్రేక్షకుల్లో సహజంగానే భారీ క్రేజ్ ఏర్పడింది. టాలీవుడ్ టాప్ స్టార్స్ నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన 'వీర సింహారెడ్డి' 12న, మెగాస్టార్ చిరంజీవి నటించిన 'వాల్తేరు వీరయ్య' 13న ప్రేక్షకుల ముందుకొచ్చేశాయి. ఈ సినిమాలకు ముందే తమిళ స్టార్ హీరో అజిత్ నటించిన బ్యాంక్ రాబరీ యాక్షన్ థ్రిల్లర్ 'తునీవు' 11నే ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. తెలుగులో 'తెగింపు' పేరుతో రిలీజ్ చేశారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక యావరేజ్ మూవీ అనిపించుకుని అభిమానుల్ని నిరుత్సాహ పరిచింది. ఇదే సమయంలో తమిళంలో విడుదలైన 'వారీసు' కూడా ఇదే ఫలితాన్ని రాబట్టి షాకిచ్చింది. ఇదే మూవీని తెలుగులో 14న విడుదల చేస్తున్నారు. ఇదిలా వుంటే భారీ అంచనాల మధ్య విడుదలైన బాలయ్య 'వీర సింహారెడ్డి' కూడా యావరేజ్ టాక్ ని దక్కించుకుంది. గోపీచంద్ మలినేని రూపొందించిన ఈ ఫ్యాక్షన్ డ్రామా ఫ్యాన్స్ కి పూనకాలు తెప్పిస్తున్నా.. సాధారణ ప్రేక్షకుల్ని మాత్రం ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక అతి హింసతో యావరేజ్ అనిపించుకుంది. దీంతో అందిరి దృష్టి చిరంజీవి 'వాల్తేరు వీరయ్య'పై పడింది. ఈ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నా కానీ ఆశించిన స్థాయి కథాకథనాలు లేకపోవడంతో ఇది కూడా యావరేజ్ మూవీ అనిపించుకుంది. సంక్రాంతి బరిలో హాట్ ఫేవరేట్ మూవీస్ అనిపించుకున్న సినిమాలన్నీ యావరేజ్ టాక్ ని సొంతం చేసుకోవడం సంక్రాంతి హిట్ ఇంత వరకు పడకపోవడంతో అందరి దృష్టి ఇప్పుడు యంగ్ హీరో సంతోష్ శోభన్ నటించిన 'కల్యాణం కమనీయం'పై పడింది. యువీ క్రియేషన్స్ వారు యువీ కనెక్ట్స్ బ్యానర్ లో నిర్మించిన ఈ మూవీని 14న రిలీజ్ చేస్తున్నారు. పెద్ద సినిమాల మధ్య చిన్న హీరో సినిమా సాండ్ విచ్ లా నలిగిపోతుందనే కామెంట్ లు నిన్న మొన్నటి వరకు వినిపించాయి. కానీ బరిలో దిగిన సినిమాలన్నీ యావరేజ్ టాక్ ని దక్కించుకోవడంతో ఇప్పుడు అందరి దృష్టి చిన్న హీరో సంతోష్ శోభన్ నటించిన 'కల్యాణం కమనీయం'పై అందరి దృష్టి పడింది. ఈ మూవీకి గనక గుడ్ టాక్ మొదలైందంటే సంక్రాంతికి సంతోష్ శోభన్ జాక్ పాట్ కొట్టేసినట్టేనని అలా జరిగితే తనే సంక్రాంతి విజేతగా నిలుస్తాడనే కామెంట్ లు వినిపిస్తున్నాయి.



# దసరా షూట్ పూర్తయ్యిందన్న నాని

సహజత్వానికి దగ్గరగా ఉండే పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకుల్లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాడు నేచురల్ స్టార్‌నాని. ఫలితం ఎలా ఉన్నా ఆయన మాత్రం వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంటాడు. అయితే గతకొంత కాలంగా నాని సినిమాలు కమర్షియల్‌గా సేఫ్ కాలేకపోతున్నాయి. 'ఎమ్‌సీఏ' తర్వాత నాని నటించిన ఒక్క సినిమా కూడా కమర్షియల్ హిట్ సాధించలేకపోయాయి. ప్రస్తుతం నాని ఆశలన్నీ 'దసరా' సినిమాపైనే ఉన్నాయి. శ్రీకాంత్ ఓదెలా దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ తాజాగా షూటింగ్ పూర్తిచేసుకుంది. ఈ సందర్భంగా నాని ఇన్‌స్టాగ్రామ్‌లో 'ఎపిక్ మూవీ దసరా షూటింగ్ పూర్తయింది. డైమండ్ లాంటి సినిమా ఎప్పుడూ ప్రకాశిస్తుంది' అని పోస్టు చేస్తూ చిన్న వీడియో గ్లింప్స్ షేర్ చేశాడు. ఈ సినిమా కోసం నాని మాస్ అవతారంలో పూర్తిగా మేకోవర్ అయ్యాడు. ఈ వీడియో షేర్ చేసిన కొన్ని క్షణాలకే గడ్డం, మీసం తీసేసి లవర్ బాయ్ లుక్‌లో దర్శనం ఇచ్చాడు. న్యూడే న్యూమీ అంటూ క్యాప్షన్ పెట్టి క్లీన్ షేవ్‌తో ఉన్న మిర్రర్ ఫోటోను అభిమానులతో పంచుకున్నాడు. ఈ లుక్ నాని తదుపరి సినిమా కోసమే అంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన దసరా సినిమాలో నానికి జోడీగా కీర్తిసురేష్ నటిస్తుంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, పాటలు సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. మొదటి సారి నాని ఫుల్ లెంగ్త్ ఊరమాస్ క్యారెక్టర్ చేస్తుండటంతో నాని అభిమానుల్లోనే కాదు ప్రేక్షకుల్లో కూడా విపరీతమైన ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని మార్చి 30న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## మహిళా మోర్చా ఆధ్వర్యంలో
# రంగవల్లికల పోటీలు

### బహుమతుల పంపిణీ

**సికింద్రాబాద్ జనవరి 13 (ప్రజామంటలు):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బన్సీలాల్ పేట డివిజన్ బండమైసమ్మ నగర్ లో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆద్వర్యంలో శుక్రవారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా ముగ్గుల



పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతిని అందచేశారు. పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయలకు ప్రతీకలని పలువురు వక్తలు పేర్కొన్నారు. మహిళా మోర్చా నాయకురాలు గంధమాల స్పందన ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళా మోర్చా అద్యక్షురాలు లక్ష్మీ పద్మజ, సికింద్రాబాద్ పార్లమెంటరీ కన్వీనర్ టి.రాజశేఖర్ రెడ్డి, నాయకులు ఉమేశ్ ఖండేల్వాల్, రాధికా దేశ్ పాండే, హరినాథ్ నాయిూ, మల్లేశ్, విద్యామోహన్, సుచరిత, ఛాయదేవి, బిందు,వెంకటేశ్, రవి టెండూల్కర్, రమేశ్, కుర్మ శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రి ఆరోగ్యశ్రీ
# కో ఆర్డినేటర్‌కు ప్రమోషన్

### ఖమ్మం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ప్రొ. రాజేశ్వర్ రావు

**సికింద్రాబాద్ జనవరి 13 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రి మైక్రోబయాలజీ హెచ్.ఓ.డీ, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్, టీజీజీడీఏ ప్రెసిడెంట్ ప్రొ. ఎస్. రాజేశ్వర్ రావు కు ప్రమోషన్ వచ్చింది. ఈమేరకు





ఆయనను ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ (అడిషనల్ డీఎంఈ) గా నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు రాజేశ్వర్ రావు శనివారం ఖమ్మం వెళ్ళి, అక్కడ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ గా భాద్యతలు స్వీకరించ నున్నారు. హెల్త్ మినిస్టర్ టి.హరీష్ రావు, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డీఎంఈ డా. కె. రమేశ్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ లకు ఈసందర్భంగా రాజేశ్వర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. గాంధీ ఆసుపత్రిలో శుక్రవారం సాయంత్రం మైక్రోబయాలజీ వైద్య సిబ్బంది ప్రొ. రాజేశ్వర్ రావు కు అభినందనలు చెబుతూ, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు డా. నవనీత, డా. పూజ, డా. జిగిసా, డా. సాధియా, సిబ్బంది పాల్గొన్నారు.

## "వాస్తవమ్మురా చిన్నన్న"
# పుస్తకావిష్కరణ

**జగిత్యాల జనవరి 13 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రధాన గ్రంథాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రముఖ కార్టూనిస్టు ఉపాధ్యాయుడు రచించిన 'వాస్తవమ్మురా చిన్నన్న' కవితా సంపుటి



అవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చిట్టి కవితలు సందేశాత్మకంగా ఉన్నాయంటూ పుస్తకం యొక్క ప్రాశస్త్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా పాఠకుల ఉపయోగార్థం చిన్నన్న పది కవితల పుస్తకాలను విరణ చేశారు. ఈ కార్యక్రమంలో బాబా, గడప చంద్ర శేఖర్, రంజిత్, సిద్దార్థ మరియు గ్రంథాలయ భాద్యులు, విద్యావంతులు తదితరులు పాల్గొన్నారు. వీరికి "ప్రజామంటలు తెలంగాణ జాతీయ దినపత్రిక" ఎడిటర్ సిహెచ్. వి. ప్రభాకర్ రావు మరియు పాత్రికేయ మిత్రులు, జగిత్యాల టౌన్ రిపోర్టర్ వనమాల గంగాధర్ లు శుభాకాంక్షలు తెలిపారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com